


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 18 పేజీలు




## అధికారులు ఆదుకుంటారా..
# అవకాశం కల్పిస్తారా..

- ఏళ్లనుండి ఇదే బాధలు..చూస్తున్నారు, వెళ్తున్నారు.
- సమస్య పరిష్కారం లేదు..పైసా నిధులు లేవు
- కల్వర్టు తెగిపోయి ప్రజల అవస్థలు.
- వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలు బందు
- డబ్బులు లేకపోతే టోల్ టాక్సీకి అనుమతివ్వాలి - గ్రామస్తుల డిమాండ్

2లో

సూర్య,రాయికల్

## గురువులకు వందనం..
# అభివందనం..

- "ఉపాధ్యాయ" వృత్తి నుండి "రాష్ట్రపతి" దాకా...
- అత్యున్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి రాధాకృష్ణ...
- నేడు (సెప్టెంబర్ 5) "ఉపాధ్యాయ దినోత్సవం"



సూర్య రామడుగు

వ్యక్తిత్వ వికాసానికి విద్య మూల హేతువు. అజ్ఞానానికి విజ్ఞానానికి మధ్య అది సేతువు. తపస్సు తొలగించి జీవితానికి ఉషస్సు తెచ్చి శాశ్వతమైన తేజస్సును అందించేది విద్య. జ్ఞాన శక్తితో ఉదాత్తమైన యుక్తితో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ వారి అభ్యున్నతిని ఆకాంక్షించే దివ్య చైతన్య స్ఫూర్తి గురువు... నేడు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా "సూర్య" ప్రత్యేక కథనం...

2లో

## నేడు త్వరగా గణేశ్ విగ్రహాలను
# నిమజ్జనానికి తరలించండి

- దేశభక్తి ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు
- ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం చేసి స్ఫూర్తిదాయక సందేశమిద్దాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- మానకొండూరు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి

సూర్య - మానకొండూర్ :

ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. అందులో భాగంగా రేపు ఉదయం నుండే గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా (మిగతా 2లో)





## అభివృద్ధికి ఆమడ దూరంలో బండపల్లి

సూర్య చందుర్తి

- అసంపూర్తిగా పల్లె దవాఖాన భవన నిర్మాణం...
- పాత అద్దె భవనంలో దవాఖాన నిర్వహణ.
- సరియైన బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు.
- గ్రామ అభివృద్ధికి అడ్డు గ్రామప్రముఖ వ్యక్తులేనా?

2లో



## పాఠశాల యాజమాన్యం ధనదాహం
# బలవుతున్న విద్యార్థుల భవితవ్యం

- ఓ వైపు పెట్రోల్ బంకు మరోవైపు నెషనల్ హైవే
- పశువుల కొట్టాలను తలపిస్తున్న తరగతి గదులు
- జగిత్యాలలో ఓ ప్రైవేటు స్కూల్ నిర్వహణ తీరిది
- పట్టించుకోని అధికారులు

8లో

సూర్య జగిత్యాల ప్రతినిధి



# అధికారులు ఆదుకుంటారా..అవకాశం కల్పిస్తారా..

**సూర్య,రాయికల్**

గౌరవనీయులైన జిల్లా ఉన్నత అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు నిధులు కేటా యించి ఆదుకుంటారా..లేని యెడల టోల్ టాక్స్ వసూలుకు అనుమతిస్తారా అంటూ గ్రామస్తులు తమ గ్రామ సమస్య పై వినూత్న పోరాటం చేస్తున్నారు.అకాల వర్షాలతో గ్రామం అల్లాడు తున్న,అత్యాసర సమయాల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న అధికారులు వస్తున్నారు, పోతున్నారు కానీ సమస్య పరిష్కారం చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మూటపల్లి గ్రామస్తులు.వివరాలలోకి వెళ్ళితే వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు మూటపెల్లి - కొత్తపేట మధ్యలో ఉన్న తాళ్ల ఒర్రె వంతెన భారీ వర్షాలకు కూలడం,ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. అధికారులు వస్తున్నారు పోతున్నారు తప్ప మా గోడు వినడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వారం రోజులుగా గ్రామ ప్రజలకు, పశువులకు,రైతులకు అలాగే ప్రయాణికులకు రవాణా చాలా ఇబ్బందిగా మారింది.ఇప్పటివరకు ఎలాంటి మరమ్మత్తులు చేపట్టకపోవడం చాలా



బాధాకరం అని, ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేకపోతే గ్రామం లోని ప్రజలు తలో కొంత పోగుచేసి,అట్టి రోడ్డుకు మరమ్మత్తులు చేసి ప్రభుత్వం నుండి ఖజానా వచ్చేవరకు టోల్ టాక్స్ పెట్టుకునే విధంగా చూడగలరని,అట్టి టోల్ టాక్స్ కి రేట్లు కూడా సబాబుగా ఉండేలా 6 వీల్స్ దాటి ఉన్న వెహికల్ కి 100 రూపాయలు,4 వీల్స్ ఉన్న వెహికల్ కి 50 రూపాయలు,3 వీల్స్ ఉన్న వెహికల్ కి 30 రూపాయలు,2 వీల్స్ ఉన్న వెహికల్ కి 10 రూపాయలు చొప్పున టోల్ టాక్స్ వసూలు చేసుకోవడానికి మా గ్రామానికి అనుమతి ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రభుత్వం,అధికారులు మా గ్రామాన్ని చిన్న చూపు చూస్తున్నారు.

**- బెక్కం తిరుపతి (మాజీ సర్పంచ్)**



మా గ్రామ పరిస్థితి తెలిసి ఉండి కూడా నాయకులు, అధికారులు వస్తూ పోతు న్నారు తప్ప,గత నాలుగు సంవత్సరాల నుండి మా సమస్య పరిష్కరించడం లేదు.సొంత డబ్బులు పెట్టి ప్రజల సౌకర్యార్థం మట్టి రోడ్డు వేసి రవాణా సౌకర్యం కల్పించాం.కానీ నేటికి డబ్బులు రాలేదు. ప్రస్తుతం మా గ్రామస్థులతో పాటు,మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు. కానీ అధికారులు,నాయకులు పట్టించుకోవడం లేదు.జిల్లా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

# గురువు"లకు వందనం."అభివందనం"..

**సూర్య, రామడుగు**

ఆచార్యదేవోభవ అన్న సూక్తిని అక్షరాల అక్షర సత్య రూపంలో అమలుపరిచి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ. సెప్టెంబర్ 5 ఆయన జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 1888 సెప్టెంబర్ 5న మద్రాస్ (బ్రిటిష్ కాలం నేటి తమిళనాడురాష్ట్రం లోని తిరుత్తని గ్రామంలో సర్వేపల్లి వీరస్వామి సీతమ్మల దంపతులకు జన్మించారు. వీరి తల్లిదండ్రులు తమిళనాడుకు వలస వెళ్లారు. వీరి స్వగ్రామం ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి గ్రామానికి చెందినవారు. ఇతని బాల్యమంతా తిరుత్తని తిరుపతిలోని గడిపాడు. రాధాకృష్ణ మొదట ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగినప్పటికీ 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పని చేశాడు. 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పని చేశారు. ఇతను భారత రాజకీయ తత్వవేత్త రాజనీతిజ్ఞుడు. 1939 నుండి 1948 వరకు ఇందు బనారస్ విశ్వవిద్యాలయానికి నాలుగో వైస్ ఛాన్స్ లర్ గా పనిచేశారు. 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్ ఛాన్సలర్ గా పని చేశారు. రాధాకృష్ణ తౌలినాత్మక మతం తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రతిభావంతుడైన విశిష్టమైన పండితుల్లో ఒకరిగా పరిగణింపబడ్డాడు. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతిగా ఆ తర్వాత రాష్ట్రపతి స్థాయికి ఎదిగాడు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టి ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన గురువు రాధాకృష్ణ.. ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయి దాకా ఆయన దేశానికి చేసిన సేవలతోపాటు వృద్ధుల కోసం హెల్పింగ్ సంస్థను నెలకొల్పి ఎన్నో ప్రతిభా పురస్కారాలను అందుకున్న ఘనుడు రాధాకృష్ణ.. దేశంలో అత్యున్నత ఆలోచన గలవారు కేవలం



ఉపాధ్యాయులే అని నిరూపించిన మహానుభావుడు రాధాకృష్ణ. భారతదేశంలో 1962 నుండి సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు..

### ఉపాధ్యాయ వృత్తికి వెలకట్టలేము.....

అన్ని వృత్తుల కన్నా దేశంలో ఉపాధ్యాయ వృత్తికి మాత్రం వెలకట్టలేమని రామడుగు మండల ఆదర్శ ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్ కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 5న ఎందరో విద్యార్థి జీవితాలను తీర్చిదిద్దిన మహానుభావుడు గురువులకు మార్గదర్శి అయిన రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో ఎస్ఎస్సి లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు జిల్లా కలెక్టర్ పమేళా సత్పతి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోవడం రాధాకృష్ణ లాంటి మహానుభావుల వాళ్ల వల్లనే ఈరోజు సాధ్యమైంది అన్నారు..

**- ఆడెపు మనోజ్ కుమార్... ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్, రామడుగు మండలం కరీంనగర్ జిల్లా..**

# అభివృద్ధికి ఆమడ దూరంలో బండపల్లి

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలం ఏర్పడిన మండల మొట్ట మొదటి ఎంపీపీ గ్రామమైన బండపల్లి గ్రామము అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది. గ్రామా నికి సరియైన సౌకర్యాలు లేక అభివృద్ధి కొంటు పడుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామములో పల్లె దవఖా నాను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయగా దవఖానకు సంబంధించిన భవననిర్మాణ పనులు అసం పూర్తిగా ఉండడంతో గ్రామంలోని ఓ పాత భవ నం లో పల్లె దవకాలను నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించుటకు సిబ్బంది. ప్రజలు



ఇబ్బంది పడుతున్నారు. భవన నిర్మాణం పూర్తి కాకపోవడానికి కారణం కాంట్రాక్టర్కు బిల్లులు రాక పెండింగ్ లో ఉండడమే కారణమని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో సరియైన సౌకర్యాలు లేక గ్రామంలోని కొందరు పట్టణ ప్రాంతం వైపు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రికార్డుల్లో గ్రామ అభివృద్ధి చూపెడుతున్నారే తప్ప గ్రామ అభివృద్ధి మాత్రం శూన్యమని మండలం లోని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. చందుర్తి బండ పెల్లికి గ్రామ మైన మరిగడ్డ గ్రామం అట్టి గ్రామానికి బండ పెల్లికి ఎనుగల్ మీదుగా బస్సు సౌకర్యం లేక మండలానికి పనుల మీద వచ్చే బండ పెల్లి గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఆరోపిస్తున్నారు. అధికారులు గానీ నాయకులు గానీ గ్రామ అభివృద్ధికి తోడ్పడక పోవడం గ్రామానికి చెందిన పలువురు ప్రముఖ వ్యక్తులే కారణమై ఉండొచ్చని మండలానికి చెందిన నాయకులు ఒకరికి ఒకరు చర్చించుకుంటు




న్నారు. ఆ వ్యక్తులు ఉన్నారు కాబట్టే రికార్డుల్లో అభివృద్ధి సూచిస్తూ అధికారులు, నాయకులు వారికి దాసోహం గా మారారని అంటున్నారు. మండలంలోని ప్రతి గ్రామాన్ని ప్రభుత్వ విప్ సందర్శిస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతు న్నారని బండపల్లి గ్రామ వైపు ఆయన దృష్టి పడలేదని ఆ గ్రామంపై ఎమ్మెల్యే దృష్టి పడితే తప్పనిసరిగా అభివృద్ధి చెందుతుందని నాయ కులు అంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ బండపల్లి గ్రామ అభివృద్ధి కోసం వేచి చూడాల్సిందేనని మండల నాయకుల అభిప్రాయం.

# నేడు త్వరగా గణేశ్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించండి

## (మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడం ద్వారా సమాజానికి కరీంనగర్ నుండి స్ఫూర్తిదాయకమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కరీంనగర్లో నేడు గణేశ్ నిమజ్జన ఉత్సవాల నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మానకొండూరు చెరువును గురువారం సందర్శించారు. మాజీ మేయర్ సునీల్ రావు, రెవిన్యూ, పోలీసు అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ దేశవ్యాప్తం గా, ఇతర దేశాల్లోనూ హిందువులంతా శక్తివంతమైన పండుగ భావించే గణేశ్ ఉత్సవాలను ఘనంగా, భక్తియుత వాతావరణంలో నిర్వహిస్తున్నారని చెప్పారు. గతంతో పోలిస్తే ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగిందని చిన్న పిల్లలు కూడా వాళ్ల బస్తీల్లో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. స్వామి వారికి పూజ చేస్తూ పది మందిని పూజల్లో పాల్గొనేలా చేస్తే మంచి జరుగుతుందనే నమ్మకం అందరిలో ఉందన్నారు. ఆనాడు బ్రిటీష్ వాళ్లను పారద్రోలేందుకు హిందువులను ఐక్యంగా ఉంచేందుకు బాలగంగాధర్ తిలక్ గణేశ్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. కొందరు పండుగల పట్ల సమాజంలో తప్పుడు ఆలోచనలు కలిగించడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి దేశభక్తితో ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు. కరీంనగర్ లో గత పదేళ్లుగా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జో త్సవం జరుపుకుంటున్నాం. ఈసారి కూడా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవంలో పాల్గొనాలి పిలుపునిచ్చారు. పోలీసులు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గతంతో పోలిస్తే క్రేన్లు, స్విమ్మర్ల సంఖ్యను పెంచారని. పోయిన సారి జరిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంచినీరు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. గణేశ్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంట్ వైర్లు, చెట్లు అడ్డు లేకుండా తొలగిస్తున్నారు.పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టరు. ఎక్కడైనా ఇబ్బంది కలిగితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప దయచేసి తప్పుడు సమాచారం ఎవరూ నమ్మవద్దని అన్నారు.రేపు త్వరగా గణేశ్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలి. భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా చేసుకోవాలి ఆయన మాట్లాడారు..

### ఉత్సాహంగా ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి క్రీడలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం రెండవ రోజు ఎస్.జి. ఎఫ్ మండల స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. మండల లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన అండర్ - 14 , అండర్ - 17 విభాగాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడలకు విజేతలను ఎంపిక చేశారు.అండర్ - 14, అండర్ - 17 గర్ల్స్ టీడబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల ప్రథమ స్థానం, ఎంజెపి బాలికల పాఠశాల ద్వితీయ స్థానం, అండర్ - 17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం జడ్పీఎస్ఎస్ చెల్పూర్, జెడ్పిహెచ్ఎస్ బోర్నపల్లి ద్వితీయ స్థానం పొందింది. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ పిడి సొల్లు సారయ్య, ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, మండలం లోని వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### తహాశీల్దార్ను కలిసిన బొంతుపల్లి వాసులు

**సూర్య, వీణవంక**

ఇటీవల వీణవంకకు బదిలీ పై వచ్చిన జోగినిపల్లి అనుపమ రావును గురువారం మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భూ సమస్యలు భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల పై త్వరితగతిగా నిర్ణయాలు తీసుకుంటూ రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని తహశీల్దార్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బావు రాయమల్లు, ఎండి. సలీం, పొన్నాల లక్ష్మణ్, బావు నాగయ్య తదితరులు ఉన్నారు.



# నిరుపేదలకు గొప్ప వరం సీఎం సహాయనిధి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- కోనరావుపేటలో సీఎం సహయ నిది చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ప్రజలకు గొప్ప వరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైనా 32 మంది లబ్ధిదారులకు 10 లక్షల 20 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పలు ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న రోగులకు



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసిల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్ల పై చిలుకు చెక్కులను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

**- పాఠశాల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

పాఠశాల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కోనరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలకు 56 లక్షలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొనరావుపేట 19 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, ఈ నిధులతో ఆయా కళాశాలల్లో, పాఠశాలలో బిల్డింగ్ మరమ్మతులకు, విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు, పారిశుద్ధ్యల అవసరాలకు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరలక్ష్మి, ఎంపిడివో శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, నాగరాజు, అజీం పాషా, నాయకులు అబ్దుల్ రషీద్, వీరవేని తిరుపతి యాదవ్, గణేష్, బుర్ర రవితేజ గౌడ్, జగిడి బాపురెడ్డి, అతికం శ్రీనివాస్ గౌడ్, సదానందం, కార్తీక్ గౌడ్, పెంతల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో పడకలకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు సిబ్బందిని పడకలకు అనుగుణంగా నియమిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నియమించాలని లేని యెడల విధులను బహిష్కరిస్తామని సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ముందు నిరసన తెలిపారు. అనంతరం కోడం రమణ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో 330 పడకలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100 పడకులకు



45 మంది చొప్పున దాదాపు 150 మంది శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది పనిచేయవలసిన ఆసుపత్రిలో కేవలం 77 మంది సిబ్బందితో పని చేయించడం జరుగుతుందని దీనివలన సిబ్బందిపై అదనపు పని భారం పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. గతంలో కలెక్టర్ తో మాట్లాడి సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారే తప్ప ఇంతవరకు నియమించకపోవడంపై వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ వారం రోజుల వరకు అదనపు సిబ్బందిని నియమించి పని భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం వారం రోజుల్లో సిబ్బందిని నియమించ కుంటే హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిబ్బందితో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, భాగ్య, లత, సుజాత, జయ, తిరుపతి, రవి, లావణ్య, లలిత, మమత, స్నేహ, రంగయ్య, రమ, పుష్పలత హాస్పిటల్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా...

**- సగం లోడ్ సరిపోదు అని అగ్రహించి లారీని అడ్డుకున్న రైతులు**

**- రైతులకు సరిపడ యూరియా ఇవ్వాలని డిమాండ్ చేసిన ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం యూరియా కోసం రైతులు రోడ్డు ఎక్కి ధర్నా చేశారు. గత పది రోజుల నుంచి యూరియా వస్తుందని గంపెడు ఆశలతో ఉన్న రైతులకు లారీలో సగం లోడ్ యూరియా రావడంతో ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా ప్రజా సంఘాల నాయకుడు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ..గత పది రోజులుగా యూరియా కోసం పడి కాపులు కాస్తే సగం లోడ్ తీసుకొచ్చి పంచుతానంటూ అధికారులు వ్యవహరిస్తున్న తిరును పూర్తిగా తప్పుపట్టారు. లారీలో సగం లోడ్ బస్తాలు వీర్నపల్లిలో సరిపోవని అన్నారు. చాట్లో తవుడు పోసి కొట్లాట పెట్టినట్టుగా ప్రభుత్వం తీరు ఉందని అన్నారు. మండలంలో రైతాంగానికి సరిపడే యూరియా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వరి నాట్లు వేసి నెలలు గడిచి ముదుర్లు కలుస్తున్నా పరిస్థితి ఉందని అయినా యూరియా మాత్రం రైతులకు అందని ద్రాక్ష లాగా ఉందని అన్నారు. ధర్నా చేసే రైతులకు పోలీస్‌లు నచ్చచెప్పిన వినలేదు, ధర్నా దగ్గరికి తహాసీల్దార్ ముక్తార్ పాషా, ఏఎంసి చైర్మన్ రాములు నాయక్ చేరుకొని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని అన్నరు. సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.



## కళాశాల, పాఠశాల మరమ్మతులకు నిధులు విడుదల

**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల బిల్డింగ్ మరమ్మతులకు, విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు, పారిశుద్ధ్యల అవసరాలకు 18 లక్షల 47 వేలు రూపాయలుఅలాగే స్థానిక కేజీబీవీకి సమగ్ర శిక్ష నిధుల నుండి 58 లక్షలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిధులు మంజూరకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కళాశాల సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గణేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యత, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యక్తిత్వాన్ని, గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటీషన్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు కే.గణేష్, ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, నందిని, లావణ్య, రజిత, ప్రవళిక, చందన, కరుణలను పూలమాలలతో సత్కరించారు.

## బొజ్జగణపయ్యకు 108 రకాల ప్రసాదాలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మహిళలు గురువారం 108 రకాల ప్రసాదాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఉదయం మహిళలు కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బొజ్జగణపయ్య ఆశీస్సులతో ప్రజలపై ఉండి సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంట, పశువులు బాగుండాలని ఆ విఘ్నేశ్వరుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## గణపతి యొక్క ప్రత్యేకత ఎల్ ఈ డిలో వీక్షించిన భక్తులు...

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండలో బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం చేస్తున్నారు. బుధవారం రాత్రి గణపతి వద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి గణపతి యొక్క ప్రత్యేకత గూర్చి సినిమా ధార భక్తులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో సంజు, రాజు, ప్రదీప్, అఖిల్, గౌషాద్, బబ్లు, విగ్నేష్, అభి, సాయి, సత్తి రెడ్డి, నిఖిల్, బీసీ కాలనీ మహిళలు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్మాల గురుకుల విద్యాలయం ఆవరణ పరిశుభ్రం

**- కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాలయంలో పనులు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు గురువారం చేపట్టారు. ఆ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను అధికారులు బ్లేడ్ ట్రాక్టర్, గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బందితో పరిశుభ్రంగా చేయించారు. దీంతో ఆవరణ అంతా శుభ్రంగా మారింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సృజన తదితరులు ఉన్నారు.



# ముంపు భూముల పెండింగ్ పరిహారం చెల్లించాలి

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి వినతి పత్రం అందించిన ఉండేడా గ్రామస్తులు

**సూర్య ఎండపల్లి**

ముంపు భూముల నష్ట పరిహారం ఇప్పించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ముంపు బాధితులు వినతిపత్రం అందించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణంతో ఉండేడ గ్రామంలోని దళితులకు సంబంధించిన పట్టా, భూములు అలాగే పరం పోగు భూములకు సంబంధించిన 44.8 ఎకరాల భూములకు సంబంధించిన నష్టపరిహారం మంజూరు గురించి సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్



దృష్టికి కాంగ్రెస్ నాయకుడు ఆవుల తిరుపతి తీసుకుపోవడం జరిగింది, వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన రామ గుండం నీటిపారుదల శాఖ ఈఈతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా ఉండేడ గ్రామానికి సంబంధించిన భూ పరిహారం అందజేయవలసిందిగా ఇరిగేషన్ అధికారులను ఆదేశించడం జరిగింది, సానుకూలంగా స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు ఉండేడా ముంపు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు. (మెడిసిన్) అందుబాటులో



ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్‌లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని. రోగి లక్షణాలు రికార్డు చేయాలి ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. ఈ తనిఖీలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణంలోని శ్రీ నారాయణ స్కూల్,శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవికిరణ్, పాఠశాల కోశాధికారి నీలి శ్రీనివాస్,ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ హాజరైనారు.విద్యార్థులు గురువారం ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించి విద్యార్థిని, విద్యార్థులకు బోధన చేయడం వలన విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి పైన ఉన్న బాధ్యత తెలిసి రావడం జరుగుతుందని ఉపాధ్యాయ వృత్తి అనేది మిగతా వృత్తులలో లాగా కాకుండా ఉపాధ్యాయ వృత్తి అనేది ప్రపంచంలో అన్నిటికంటే గొప్పదని విద్యార్థులు చెప్పడం జరిగింది. ఉపా



ధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రబంధకారిణి అధ్యక్షులు రవి కిరణ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఉపాధ్యాయులందరికీ ఒక మంచి గౌరవంగా భావించండమనేది ప్రతి బోధకునికి గొప్ప విషయమని తెలియజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల పాఠాలను మంచిగా నేర్చుకొని సంస్కృతి సాంప్రదాయాలతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ పిన్నంశెట్టి జ్యోతిర్మయి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, శిశు మందిరం కమిటీ, సమితి సభ్యులు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.



# మల్యాల ఎక్స్ రోడ్‌లో (ఎన్ఎస్‌వి) ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా ఓనమ్ సెలబ్రేషన్స్

**సూర్య మల్యాల**

కేరళలో జరుపుకునే అతి ముఖ్యమైన పెద్ద పండుగల్లో ఓనమ్ ఒకటనీ తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగను ఎంత బాగా జరుపుకుంటామో కేరళలో అంతే సందడిగా ఓనమ్ పండుగను సెలబ్రేట్ చేసుకుంటారాని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకురాలు డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంట కోతకు రావడంతో అందుకు ఆనందపడుతూ చేసుకునే పండగ పురాణాల ప్రకారం.. 10 రోజుల ఓనమ్ పండగను గొప్ప మహా రాజైన మహాబలిని ఆహ్వానించే సంజ్ఞగా జరుపుకుంటారనీ 10 రోజుల ఈ పండగలో ఈ రెండు రోజులను మాత్రం కేరళ ప్రజలు చాలా ముఖ్యమైన రోజులుగా భావిస్తారనీ వారు చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు ఈ సాంప్రదాయ దుస్తులలో హాజరై పూలతో రంగవల్లికలు వేసి వాటిని మధ్యలో దీపాలు పెట్టి వెలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మహంకాళి ఆలయానికి భూమి పూజ

**సూర్య మెట్‌పల్లి**



పట్టణ శివారులోని గుండు గుట్ట వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న కురుమల ఆరాధ్య దైవం మహంకాళి అమ్మ ఆలయానికి పట్టణ మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్. గురువారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ అధ్యక్షులు కోట రమేష్,కోట మహేష్, కోరే రమేష్, కోట సాయన్న,కోట శ్రీనివాస్,గడ్డం మల్లేష్,కోట కుమార్, గడ్డం మల్లేష్, కోరే గంగారం, కోట చిన్న నరసింహులు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ధర్న

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల రైతులకు యూరియా ఇవ్వడం లేదంటూ బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నారని ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లిబీజేపీ సీనియర్ నాయకులు కట్ట మహేష్‌లి పాల్గొని వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ గొల్లపల్లి మండలంలో యూరియా అధికార పార్టీ నాయకులకు ఇంటికి దొంగా దారిన అధికారులు పంపిస్తున్నారనీ అన్నారు. చిన్న రైతులకు యూరియా దొరకడడం లేదన్నారు. మండల రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని రోజు వారీగా ఎంత స్టాక్ యూరియా వస్తుంది ఏ షాప్‌కి ఎంత యూరియా కేటాయిస్తున్నారు. మొత్తం మండలంలో స్టాక్ ఎంత ఉంది అనే వివరాలు రైతు వేదికలో సమాచారం ఉంచాలని, AEOల ద్వారా మండల రైతులకు సమాచారం చెరవేయలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ పట్టణ అధ్యక్షుడు సంగెం కళ్యాణ్ మండల రైతులు చెవుల తిరుపతి రాజేష్ లక్కం సాయి కుమార్ 200 మంది రైతులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంను ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలి

## - ఎస్ఐ నరేష్ కుమార్

**సూర్య మల్యాల**




మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నిమజ్జనాలను మండపాల నిర్వాహకులు ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై నరేష్ కుమార్ పేర్కొన్నారు వినాయకులను ఊరేగింపు కార్యక్రమంలో డీజే లను వినియోగించవద్దని మండపాల నిర్వాహకులను ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎలాంటి అల్లరి జరగకుండా మండపాల నిర్వాహకులే బాధ్యత తీసుకోవాలని అన్నారు. వినాయకులను 10 గంటల లోపు నిమజ్జన కార్యక్రమాన్ని వీలైనంత తొందరగా ముగించేందుకు చొరవ తీసుకోవాలని అన్నారు నిమజ్జనం చేసే సమయంలో పిల్లలు వెళ్లవద్దని అన్నారు నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు వినాయక నిమజ్జనం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టనున్నట్టు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

# ఆత్మహత్య...

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామానికి చెందిన జక్కుల రాజయ్య S/O మల్లయ్య 50 సంవత్సరాలు కులం యాదవ అనునతడు తనకు గల ఆరోగ్య సమస్యల కారణంగా పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకోగ తన భార్య అయిన జక్కుల శంకరవ్వ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి నట్లు గొల్లపల్లి ఎస్ఐ తెలిపారు.

# ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల శ్రమను గుర్తించాలి

**- కష్టపడి మంచి ఉన్నత శిఖరాలను అందుకోవాలి**

**- సన్ షైన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఎంఈఓ మహేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయుల శ్రమని గుర్తించాలని, కష్టపడి మంచి ఉన్నత శిబిరాలను అందుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ ఎంఈఓ సిరిమల్లె మహేష్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ పాఠశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతి గదుల్లోకి వెళ్లి పాఠాలు చెప్పి తమ ప్రత్యేకతను చూపించారు. చిన్నారులు సంతోషంతో, ఉత్సాహంతో కార్యక్రమాలలో పాల్గొని పాఠశాల ఆవరణను సందడిమయం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఈఓ మహేష్ మాట్లాడుతూ




ఉపాధ్యాయులు చెప్పే మాటలు పాఠాలను శ్రద్ధగా విని, వాటిని జీవితంలో ఆచరించాలనీ కోరారు. విద్య అనే వెలుగుతోనే మన భవిష్యత్తు ప్రకాశిస్తుందని తెలిపారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, కృషి ప్రతి విద్యార్థిలో ఉండాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పాటిస్తేనే మీరు మంచి పౌరులుగా ఎదగగలరని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయుల బృందం కలిసి ఎంఈఓ మహేష్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. వారు ప్రతిరోజూ ఎంతో శ్రమిస్తూ తమ జీవితంలోని అమూల్యమైన సమయాన్ని విద్యార్థుల కోసం ఇస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల పాఠాలు శ్రద్ధగా విని, సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివితేనే మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని తెలిపారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల కృషిని గుర్తించాలిని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పిల్లలందరూ తమ ఒక్క తరగతి క్లాస్ టీచర్‌ను సన్మానించారు. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయులు నిహారిక, మమత, అంజుమ్, జెస్సి, సుప్రియ, సుమలత, అభిలాష, మహాలక్ష్మి, విద్యార్థులు, పాల్గొన్నారు.









## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని మారేడుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జానకీ దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ఘనంగా గురుపూజోత్సవం

**సూర్య-సుల్తానాబాద్**



ఉన్నతమైన స్థానానికి ఎదిగేందుకు కృషి చేస్తున్న గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో కఠినమైనప్పటికీ గౌరవప్రదంగా ఉంటుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకొని విద్యార్థులకు విద్యాబోధన చేయడం గురువులకు దక్కుతుందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటిక, నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకు బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య-సుల్తానాబాద్**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వెలిసిన గణనాథులను గురువారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని గాంధీనగర్, వైశ్య భవన్ లలో కొలువైన వినాయకులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గణపతి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణారావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. గాంధీనగర్ గణపతి మండపం వద్ద పట్టణానికి చెందిన టాక్స్ కన్సల్టెంట్ వెంగళదాసు శ్రీధర్ భక్తులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గాజుల రాజమల్లు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, కుమార్ కిషోర్, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ, గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ బాబు రావు, మేరుగు యాదగిరి, తుమ్మ రాజ్ కుమార్, మేడి శ్రీధర్, శ్రీకాంత్, తుమ్మ నిశాంత్, ఆషాడపు క్రాంతి, ఎల్లే శివ, పాల్గొన్నారు.

## గాయత్రి కాలేజిలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పట్టణంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకుని కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ కేక్ కట్ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచలంచెలుగా ఎదిగి ఉపరాష్ట్రపతిగా,రాష్ట్రపతి గా దేశానికి ఎనలేని సేవలందించిన మహెూన్నత వ్యక్తి గా ఎదిగారని అన్నారు.ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు తో సత్కరించిందని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాక్షించారు.అనంతరం విద్యార్థులు కళాశాల చైర్మన్ తో పాటు ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరుపుకోవాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య ఎలిగేడు**

గ్రామాల్లో వినాయకుని నిమజ్జనం పురస్కరించుకొని అందరూ శాంతి యుతంగా జరుపుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు ఎలిగేడు,శివపల్లి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే విజయ రమణారావు పర్యటించి పలు మంటపాలలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా భజన సంకీర్తనలతో ర్యాలీగా వెళ్లి నిర్ణీత సమయంలో గణేష్ నిమజ్జనాలను పూర్తి చేసుకోవాలన్నారు.ఎలాంటి గొడవలకు



తావివ్వకుండా జాగ్రత్తలు పాటించి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి నాయకులు సంతోష్ రావు, కోరుకంటి వెంకటేశ్వరరావు, బుర్ల సత్యనారాయణ మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి, గ్యాజంగి లక్ష్మణ్, రంగు శ్రీనివాస్ గౌడ్, గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 9న జాబ్ మేళా నిర్వహణ


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కరీంనగర్‌లోనిలోని మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 09న మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు గురువారం తెలిపారు.మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కరీంనగర్ లో అడ్మినిస్ట్రేటివ్ వింగ్, సేల్స్ వింగ్ ప్రొడక్షన్ వింగ్, క్వాలిటీ కంట్రోల్ వింగ్‌లో పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు పదవ తరగతి, ఇంటర్, డీగ్రి, జిఎన్ఎం, బీటెక్, ఎంబీఏ, ఐటిఐ డిప్లమా ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 44 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 9న ఉదయం 11 గంటలకుసర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9493472412, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని తెలిపారు.

## NCOA క్లబ్ వినాయకుని దర్శించిన మనాలి ఠాకూర్

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

రామగుండం శాసనసభ్యు లు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ గురువారం రోజు 8వ కాలనీలోని NCOA క్లబ్ వద్ద ప్రతిష్ఠించిన వినాయకుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యుల, ప్రాంత ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి, ఆరోగ్య సంపదల కోసం ప్రార్థనలు చేశారు. స్థానిక భక్తులతో కలిసి ఆరతులు చేస్తూ భక్తి శ్రద్ధలతో గణపతిని సేవించారు. కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విఘ్నేశ్వరుడు ప్రజలందరికి సుఖశాంతులు ప్రసాదించాలి అని మనాలి ఠాకూర్ ఆకాంక్షించారు.



# జాతీయస్థాయిలో సింగరేణి నాలుగు గనులకు “ ఫైవ్ స్టార్” రేటింగ్ అవార్డులు

**-కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా స్వీకరించిన సింగరేణి సీఎండీ ఎన్.బలరాం**

**-చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని పిలుపునిచ్చిన సీఎండీ ఎన్.బలరాం**




**సూర్య, సెంటినరీ కాలనీ**

పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబాయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నూనావత్ బలరాం నాయక్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్‌టెన్షన్, ఇల్లందు ఏరియాకు చెందిన జేకే-5 ఓసి, భూగర్భ గనుల్లో శ్రీరాంపూర్ ఏరియా కి చెందిన ఆర్కే-6 గని , ఆర్కే న్యూ టెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతి ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణ హిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుంచి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుంచి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరాం తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుంచి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం. 20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం. గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా.. ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగు పరుచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జిఎం మునిగంటి శ్రీనివాస్, జేకే-5 ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ అడపాల కృష్ణ మోహన్ రావు, ఆర్జీ ఓసీపీ-1 మేనేజర్ రావుల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

**5 స్టార్ రేటింగ్ అంటే ఇదే:-**

దేశంలో బొగ్గు గనులు & లిగ్నైట్ గనుల పనితీరును స్వీయ మూల్యాంకనం చేయడం, బొగ్గు & లిగ్నైట్ కోసం స్టార్ రేటింగ్ విధానం భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కోల్ చే రూపొందించబడింది. 01.04.2019 నుండి ఈ స్టార్ రేటింగ్ అమలు చేయబడుతుంది. ముఖ్యంగా బొగ్గు గనుల కార్యకలాపాలు అనేక నియమాలు & నిబంధనలకు లోబడి ఉండాలని భావిస్తున్నారు. ఇవి ప్రధానంగా భద్రత, పర్యావరణం, ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబాల పునరావాసం, కార్మికుల సంక్షేమం మొదలైన వాటికి సంబంధించినవి పరిగణనలోకి తీసుకుంటారు. అన్ని గనులు అన్ని నిబంధనలకు లోబడి ఉండాలని భావిస్తున్నప్పటికీ, వివిధ స్థాయిలలో కొన్ని వైరుధ్యాలు ఉన్నాయి. మైనింగ్ రంగం అభివృద్ధి చెందుతూ మరింత సమర్థవంతంగా అభివృద్ధి చెందుతోంది. సురక్షితమైన మైనింగ్ టెక్నిక్‌లు వస్తున్నాయి. కొన్ని గనులు ఉత్తమ పద్ధతులను అవలంబించడంలో మరికొన్నింటికి ముందున్నాయి. అలాగే వివిధ గనుల ఆర్థిక పనితీరును పరిగణనలోకి తీసుకుంటే గణనీయమైన వైవిధ్యం ఉంది. పైన పేర్కొన్న రంగాల పరంగా అత్యుత్తమ ప్రదర్శనకారులను గుర్తించడం, వారికి తగిన గుర్తింపు ఇవ్వడం చాలా ముఖ్యం. బొగ్గు గనుల స్టార్ రేటింగ్ కూడా అదే పని చేస్తుంది. దేశంలో కోల్ ఇండియా లో 158 అండర్ గ్రౌండ్ గనులు,174 ఓపెన్ కాస్ట్ లు,సింగరేణి లో 29 అండర్ గ్రౌండ్ లు, 19 ఓపెన్ కాస్ట్ లు, ఇతర కంపెనీలకు చెందిన ఎన్నో బొగ్గు గనులు ఉన్నాయి. వీటన్నింటినీ కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారుల బృందం పరిశీలించి, వారు చెప్పిన, కేటాయించిన నిబంధనల ప్రకారం ఉంటే 5 స్టార్ రేటింగ్ కేటాయిస్తారు.

**అభినందనలు తెలిపిన డైరెక్టర్లు :-**

5 స్టార్ రేటింగ్ సాధించినందుకు ఆయా గనుల అధికారులను, కార్మికులను డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), గౌతం పొట్రూ(పా), మోకాళ్ళ తిరుమలరావు (ఈఅండ్ఎం) లు అభినందించారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం వేడుకలు

**సూర్య సారంగాపూర్**



జరగపుడు మండలంలో ని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జ న వేడుకలను వైభవంగా నిర్వహించారు. వినాయక మంటపల వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయకుని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి గ్రామ శివారులో గల చెరువులో నిమజ్జనం వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మైలారపు రాజయ్య, జై భీమ్ యూత్ సభ్యులు కుంటాల నరసయ్య, బర్ల గంగాధర్, విగ్రహ దాత పసుల రవి కిరణ్, నక్క రంజిత్, మేకల రాజేష్ ,బర్ల రమేష్ ,బర్ల మహేష్, కుంటాల శేఖర్, కుంటాల రాజకుమార్, ఇందారపు గంగాధర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమజ్జనంలో శాంతిభద్రతలకు విగతం కలిగిస్తే కఠిన చర్యలు

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**

**సూర్య మెట్‌పల్లి:-**



వినాయక నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిమజ్జనంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు.గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో వినాయక మండపాల నిర్వహకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిమజ్జనం సందర్భంగా డీజేలు, సౌండ్ సిస్టంలు, బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో మద్యం సేవించి నృత్యాలు చేస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనం శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసులకు సహకారం అందించాలని కోరారు.పోలీస్ నిబంధనలు ధిక్కరించి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సబ్ ఇన్స్పెక్టర్. పబ్బా. కిరణ్ కుమార్ ఉన్నారు.

## గణేశుడికి 51 ప్రసాదాలతో నైవేద్యం

**సూర్య మెట్‌పల్లి**

మెట్‌పల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక మండపంలో వినాయక నవరాత్రులు భక్తితో సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం వినాయకుడికి 51 ప్రసాదాలతో భక్తులు నైవేద్యం సమర్పించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి.సాయంకాల వేళ గణపయ్యకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక కార్యనిర్వహణ కమిటి సభ్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**- విద్యార్థులకు అన్న ప్రసాదం వితరణ**

**సూర్య మెట్‌పల్లి:-**



పట్టణంలోని బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలోప్రతి ఏటా వినాయకుని ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహిస్తారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి. పాఠశాల విద్యార్థులకు అన్నప్రసాదం అందిం చారు.ఈ కార్యక్రమంలో బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ బుర్ర ప్రసాద్ గౌడ్, జయశ్రీ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్**

**సూర్య కోరుట్ల టౌన్.**




కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం కోజాన్ కొత్తూరు,కేశవపూర్, కోమటి కొండాపూర్,ఎద్దండి గ్రామాలలోనీ వరి, పసుపు,మొక్కజొన్న తదితర పంటలు నీట మునిగిపోయాయని ఆయా గ్రామాల రైతులు మానుక ప్రవీణ్ కుమార్ తో మొరపెట్టుకున్నారు. నష్టపోయిన ఆయా గ్రామాల రైతులు బాసెట్టి లింగన్న,బాసెట్టి లక్ష్మీనారాయణ,రాజా గంగారం, రాజన్న, వెల్లాల నరేష్,నాగన్న,గుండ్ల గణేష్,బెంగాల గంగాధర్,రాజేందర్,రాజశేఖర్, నరసవ్వ పంటల నష్టాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్,జిల్లా మంత్రి వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కటకం మహదేవ్, రఫీయొద్దీన్, మారుతి,గజ్జెల్లి గణేష్,శంకర్,రమేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

**సూర్య జగిత్యాల అర్బన్**



కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,బొల్లం విజయ్,వెల్మల ప్రకాష్ రావు ,పి.సి.హన్మంత రెడ్డి,ఆశోక్ రావు, దిండిగాల విఠల్, ఎం.డి. యాకూబ్ తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు జిల్లాలోని జగిత్యాల ,పెగడపల్లి, ధర్మపురి, సారంగపూర్ ,బుగ్గారం మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు.,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు,కోడళ్ళు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

# విఘ్నేశ్వరుని శోభాయాత్ర, నిమజ్జనోత్సవానికి పటిష్ఠ బందోబస్తు

**- కమిషనరేట్ పరిధిలో 4,858 గణనాథులు - సీసీ కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర, నిమజ్జనోత్సవం**

**- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణనాథుడి మహా నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఇక్కడి పవిత్ర గోదావరి నదిలో లంబోదరుడిని గంగమ్మ ఒడికి చేర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. విఘ్నేశ్వరుని శోభాయాత్ర, నిమజ్జనోత్సవం సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు గురువారం మంచిర్యాల జిల్లా తాండూర్ పెద్ద చెరువు వద్ద, మంచిర్యాల పట్టణంలో నిమజ్జన శోభా యాత్ర జరిగే రూట్, గోదావరిఖని పట్టణ సమీపంలోని గోదావరి నది వంతెన వద్ద నిమజ్జనం పాయింట్ ను సీపీ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఇతర పోలీసు, ప్రభుత్వ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ మంచిర్యాల జోన్ పరిధిలో వినాయక నిమజ్జనం, శోభయాత్ర బందోబస్తు కోసం ముగ్గురు ఏసీపీలు, 11 మంది సిఐలు ఆర్ఐలు, 28 మంది ఎస్ఐ, ఆర్ఎస్ఐ స్థాయి అధికారులు, ఇతర పోలీసులు 175 మంది, 65 మంది హెూంగార్డ్స్, 30 మంది ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, 40 మంది ట్రాఫిక్, ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి క్యాడెట్లు విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి జోన్ పరిధిలో ముగ్గురు ఏసీపీలు, 8 మంది సీఐ, ఆర్ఐ లు, 24 మంది ఎస్సై, ఆర్ఎస్ఐ లు, ఏఎస్ఐ ఆ క్రింది స్థాయి పోలీసులు180 మంది, హెూంగార్డ్స్ 32 మంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది 30 మంది, ట్రాఫిక్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి క్యాడెట్లు 40 మంది, సింగరేణి సెక్యూరిటీ వంద మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలో 2334, పెద్దపల్లి జోన్ పరిధిలో 2524 మొత్తం 4,858 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కమిషనరేట్ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం 47 పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మంచిర్యాల జోన్ లో ఎక్కువ విగ్రహాలు రాయపట్నం బ్రిడ్జి గూడెం, గోదావరి పుష్కర ఘాట్, లక్షెట్ పేట, గౌతమేశ్వర టెంపుల్ మంచిర్యాల, ఇంటెక్ వెల్ సీతారాంపల్లి, ఇందారం, గోదావరి బ్రిడ్జి, పెద్ద చెరువు చెన్నూర్, పోచమ్మ చెరువు బెల్లంపల్లి వద్ద నిమజ్జోత్సవానికి ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా పెద్దపల్లి జోన్‌లో గోదావరిఖని పట్టణానికి సమీపంలోని గోదావరి బ్రిడ్జ్, మంథని లో గోదావరి నది వద్ద, పెద్దపల్లిలో ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ చేరువు లలో గణనాథుల నిమజ్జనానికి పట్టిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు సీపీ వివరించారు. పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఫ్లాట్ ఫామ్స్, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని, అన్ని ప్రాంతాలలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని, చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ఉన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సిపి గౌస్ ఆలం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో శుక్రవారం జరగబోయే వినాయక నిమజ్జన ఏర్పాట్లను గురువారం జిల్లా సిపి గౌస్ ఆలాం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి జరుగుతున్న ఏర్పాట్లను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు నిమజ్జనం చేసే వినాయక మండపాల బాధ్యులకు ఎలాంటి ఆటంకాలు, అవరోధాలు కలగకుండా చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఇంచార్జి ఏసిపి శ్రీనివాస్ జీ, హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్, జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, ఎలక్ట్రిసిటి ఏఈ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ జరీనా, ఇరిగేషన్ ఏఈ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో గణనాథునికి కోటి దీపారాధన

**సూర్య కరీంనగర్**



విద్యారాణ్యపురి రోడ్ నంబర్-2లో గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో భక్తులు భక్తి-భావనల మధ్య గణనాథునికి కోటి దీపారాధన ఘనంగా నిర్వహించారు. రాత్రి వేళలో సాగే దీపోత్సవం ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కాంతులతో నింపింది.ప్రతి దీపంలో భక్తి జ్వాలలు మాత్రమే కాదు, ఆశలు, సంకల్పాలు,మనసుని నిర్మలపరిచే ఆధ్యాత్మిక శక్తి కూడా జ్వలించాయి. చిన్నవారు నుండి పెద్దవారు వరకు అందరూ ఒకే తాటిపై నడిచి, గణపయ్య ఆశీస్సులు పొందాలని కోరుకున్నారు.గణేష్ మిత్రమండలి సభ్యులు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించి,వందలాది మంది భక్తులకు ప్రసాద వితరణ చేశారు.భక్తుల మనసుల్లో వెలిగిన దీపాలు ఐక్యత, సాత్వికత, సత్సంకల్పాలకు ప్రతీకలుగా నిలిచాయి.ప్రతి దీపం ఒక మనసు.ప్రతి మనసు ఒక ప్రార్థన.ఆ ప్రార్థనలన్నీ గణనాథుని దివ్యచరణాలకు చేరేలా గణేష్ మిత్రమండలి చేసిన ఈ కోటి దీపారాధన యావత్ ప్రాంతాన్ని భక్తి కాంతుల తారకమాలికగా మార్చింది.దీపారాధనలో వెలిగిన ప్రతి దీపం ప్రతి హృదయంలో జ్ఞానం, శాంతి, ఐక్యతల జ్యోతి పతాకంగా నిలవాలని గణనాథుని ప్రార్థించారు.

## రైతులు ఆందోళనకు పడకూడదు

**- అవసరమైన యూరియాను సరఫరా చేస్తాం**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



చొప్పదండి నియోజకవర్గంలోని రైతులెవ్వరు అధైర్య పడవద్దని, ఆందోళనకు గురి కావద్దని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. గంగాధర మండలం కురిక్యాల వద్ద గురువారం యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులను చూసిన ఎమ్మెల్యే కారు దిగి రైతుల వద్దకు వెళ్లారు. రైతులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు, సరిపడా యూరియాను సరఫరా చేసి ఆదుకోవాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని సరిపడా యూరియాను సరఫరా ఇబ్బందులేకుండా ఎమ్మెల్యే భరోసా కల్పించారు. సహకార సంఘం నిర్వాహకులతో మాట్లాడి సొసైటీకి వచ్చిన యూరియా, రైతులకు పంపిణీ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బంది పడకుండా యూరియా సరఫరా చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## విద్యోదయ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా జరుపు కున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినమైన సెప్టెంబర్ ఐదున దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నారు ఇందులో భాగంగా విద్యోదయ పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఏబూసి ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో జరుగుతున్న ఉపాధ్యాయ దినోత్సవం లో తమ పాఠశాల విద్యార్థులు తమలోని బోధన నైపుణ్యాన్ని చక్కగా ప్రదర్శించారని ఉత్తమ బోధనలు అందించిన వారికి బహుమతి ప్రధానం చేశారు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఏ బూసి మహాలక్ష్మి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు 5 వేల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణానికి చెందిన బైరి శంకర్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి తల్లి బైరి రామమ్మ ఒంటరి వృద్ధురాలు కావడంతో అంత్యక్రియల కోసం రామ కృష్ణ సేవాసమితిని సంప్రదించగా 3వ వార్డ్ మాజీ కౌన్సిలర్ మహేశుని సంధ్య-మల్లేశం స్పందించారు. అంత్యక్రియలకు రూ.5000 రామకృష్ణ సేవా సమితి సత్సంగ్ వ్యవహారాల ఇన్చార్జ్ ఉడుత శంక రయ్య చేతులమీదుగా 5వేల నగదు అందించారు.మృతుడి బంధువులు రామకృష్ణ సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**CHANGE OF NAME**

I mamidi madhavi D/o. mamidi Shankaralah R/O. H.NO 5-13/2/2/1, Alugunur, Thimmapur (mdl) Karimnagar District, Telangana.- 505527 have changed my name from Mamidi RaJamma to mamidi madhavi,before Public for all futur purpose

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జరగనున్న వినాయక నిమర్జనానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గురువారం పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు.అనంతరం మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు పాఠశాలలో పని చేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ముంతాజ్ ఫాతిమా, ఉపాధ్యాయ బృందం పి.శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రవి, పిడి బన్సీ లాల్, ముజీబ్ మొహమ్మద్, జహీదా బేగం, విజయ, దేవి, సంపత్, శ్రీనివాస్, నరోత్తం,లచ్చుమ్మ తదితరులు పాల్గొన్నారు

## మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ నందు వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి పాల్గొన్నారు. ఆయనకు కమిటీ సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటి సభ్యులు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు “కవిత”కు ఘనంగా “సన్మానం”

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రానికి చెందిన తోట కవిత ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. కాగా ఆల్ఫోర్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురుష్కరించుకొని విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా షీల్డ్ అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్యం ధనదాహం

# బలవుతున్న విద్యార్థుల భవితవ్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం దన దాహానికి విద్యార్థుల భవితవ్యం బలవుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాలను ఆనుకొనే ఉన్న పెట్రోల్ బంకు నుండి వెలువడే వాయువులను విద్యార్థులు పీల్చుకుని లంగ్స్ ఇన్ఫెక్షన్ భారిన పడే ప్రమాదం ఉంటుందని తెలిసినా పట్టించుకునే నాథులు కరువయ్యారు. పాఠశాల జాతీయ రహదారి పక్కనే ఉండటం వలన వాహనాల ధ్వనితో శబ్ద కాలుష్యం ఏర్పడి చిన్నారులు పాఠాల మీద శ్రద్ద వహించే పరిస్థితి లేదు. మరోవైపు పశువుల కొట్టాలను తలపించే తరగతి గదుల్లో పాఠాలు వింటూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అటు వైపు తొంగి చూసే వారు లేరు. ఇంత జరుగుతున్నా ఆ పాఠశాలపై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై పలువురు మండి పడుతున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధర్మపురి రోడ్డు వైపు గల ఓ ప్రైవేటు అప్పర్ ప్రైమరీ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నట్టు ఆరోపణలున్నాయి. పాఠశాల పక్కనే పెట్రోల్ బంకు ఉండగా ఇందులో వేలాది లీటర్ల పెట్రోల్, డీజిల్ విక్రయిస్తుంటారు. అయితే వీటిని వాహనాల్లో పోసే క్రమంలో పెట్రోల్ డీజిల్ వాసన గాలిలో కలిసి పోతుంటుంది. ఎప్పుడో ఒకసారి పెట్రోల్ వాసన పీల్చితే ఎలాంటి ప్రభావం ఉండదు కాని నిత్యం వందల వాహనాల్లో పెట్రోల్ పోస్తుండగా ఆ



వాయువును సమీపంలోని స్కూల్ విద్యార్థులు పీల్చితే అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ప్రధాన రహదారి పక్కనే ఎలాంటి కంపౌండ్ వాల్ లేకుండా ఉన్న భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. జగిత్యాల నుండి ధర్మపురి వెళ్లే ప్రధాన, జాతీయ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. వాటి ధ్వని కాలుష్యం, రోడ్లపై వాహనాలు తిరుగుతున్నప్పుడు దుమ్ము దూళి గాలిలో కలిసిపోయి విద్యార్థులు అనేక వ్యాదుల భారిన పడే ప్రమాదం ఉంటుందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులు చదువుతున్నట్లు సమాచారం. కాగా తరగతి గదులు మాత్రం పశువుల కొట్టాలను తలపిస్తున్నాయి. ఫీజుల వసూళ్లలో ముందుండే పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేకుల షెడ్లలోనే తరగతులు నిర్వహిస్తుండటం ఆ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా నిలుస్తుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల నిర్వాహకుడు ఓ జాతీయ రాజకీయ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ అధికారులపై పలు విధాలుగా ఒత్తిడి తీసుకు రావడంతోనే ఈ పాఠశాలపై అధికారులు దృష్టి పెట్టడంపై వెనుకంజ వేసేవారేమో అనే సందేహాలు స్థానికంగా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఈ పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### విద్యార్థులకు వసతులు కల్పించని ప్రైవేటు పాఠశాల లపై కఠినంగా వ్యవహరించాలి

**- కూర్మాచలం ఉమా మహేష్, ప్రగతిశీల న్యాయ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు**



విద్యార్థులకు వసతులు కల్పించని ప్రైవేటు పాఠశాలలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి. తరచు పాఠశాలలను తనిఖీ చేయడంతో పాటు పేరెంట్స్ కమిటీలు సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలి. ప్రైవేటు పాఠశాలల్లో అర్హత గల స్టాఫ్ ను నియమించేలా చూడాలి. పాఠశాలలపై వచ్చే ఫిర్యాదులకు తక్షణం స్పందించాలి.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలి

**- గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి - గజ ఈతగాలను అందుబాటులో ఉండేలా చూడాలి**

**- అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలి - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**సూర్య ధర్మపురి:**

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం గణేష్ నిమజ్జన ప్రాంతాలైన ధర్మపురి మండల కేంద్రంలో గోదావరి నదిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల కోసం గణేష్ నిమజ్జనం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, భారీ వినాయకులకు అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి



అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో ఎలాంటి పని చేస్తూ ప్రశాంత వాతావరణం లో నిమజ్జనం జరిగేలా చూడాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు. గోదావరిలో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

**- కరీంనగర్ సీపీ గౌస్ ఆలం**

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల కేంద్రంలో నవోదయ స్కూల్ ఎదురుగా గల ఎస్ఆర్ఎస్పి కాలువ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ప్రాంతాన్నీ గురువారం కరీంనగర్ సీపీ గౌస్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడతూ నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ,ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. నిమజ్జన ఘాట్ వద్ద కరెంటు, క్రెన్లు ఏర్పాటు చేయాలని,ఒకరి తర్వాత ఒకరు క్రమ పద్ధతిలో నిమజ్జనం చేయాలని సూచించారు. విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్య శాఖ వారు ఒకరికొకరు సమన్వయం తో పనీ చెస్తు వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేటట్టు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట



చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ నరేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగరాజు, ఇతర శాఖల సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# దేశరాజుపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- ప్రభుత్వ పాఠశాల అంగన్వాడిపల్లె దవాఖానలను ఆకస్మిక తనిఖీ**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామంలో గురువారం జెడ్పి పాం॰శాల అంగన్వాడీ పల్లె దవాఖానాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మి కంగా సందర్శించారు. ఈ సంద॰ర్భంగా పాఠశాలలోని అన్ని తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏడవ తరగతిలో మ్యాథ్స్ పాఠం వింటున్న విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం సబ్జెక్టును పిల్లలకు బోధించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో మెళకువలతో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయురాలికి సూచించారు.పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం చిన్న గదిలో నిర్వహిస్తుండడంతో పాఠశాలలో ఖాళీగా ఉన్న విశాలమైన గదికి తక్షణమే మార్చాలని ఆదేశించారు. విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫామ్ షూ ధరించేలా చూడాలని క్రమశిక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. దేశరాజు పల్లిలో "పల్లె దవాఖాన"ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. వైద్య పరీక్షలు చేయించుకుం టున్న వృద్ధులతో మాట్లాడి పల్లె దవాఖానా సేవలను అడిగి తెలుసుకు న్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకో వాలని తెలిపారు. నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని ఆదేశించారు. పల్లెలో బీపీషుగర్ వంటి వ్యాధులు ఉన్న వారి వివరాలు సేకరించి ఉచిత మందులను ప్రతినెలా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణప్రోగ్రాం ఆఫీసర్ సనా తాసిల్దార్ రాజేశ్వరి ఎంపీడీవో రాజేశ్వరి వైద్యాధికారి సిబ్బంది గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలించిన పోలీస్ కమిషనర్.

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎసిపి శ్రీనివాస్ జి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బంది, పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంత మైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహిం చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కరెంట్ ఏఈలు, మేనేజర్ జి రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెగిన కల్వర్టుల పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని రాజ్ నగర్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు వరదలకు తెగిపోయిన కల్వర్టులను,రోడ్లను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సంసందర్భంగా ఆయన అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ డ్యామేజ్ అయిన రోడ్లు,బ్రిడ్జిల మరమ్మతులు వెంటనే పూర్తి చేయించాలని సూచించారు. పని చేయని వారి కాంట్రాక్ట్ రద్దు చేసి వేరే వారితో రాజ్ నగర్,రాయికల్ మండలం లోని మూటపల్లి,వస్థపూర్ పలు గ్రామాలలో డ్యామేజ్ అయిన రోడ్లను బ్రిడ్జిలను వెనువెంటనే పూర్తి చేయించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి,కాంగ్రెస్ నాయకులు మహేందర్ గౌడ్,మండ రమేష్,కోయ్యడి మైపాల్ రెడ్డి,జగదీష్, రాజేశ్వర్ రెడ్డి,శ్రీను,రవి,రంజిత్,రాజేష్, ,లక్ష్మీనారాయణ,స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల తల్లి గోపగోని కొమురమ్మ మృతి

## - తుమ్మనపల్లిలో విషాదం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ఇద్దరు మావోయిస్టుల తల్లి గోపగోని కొమురమ్మ (92) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. అప్పటి పీపుల్స్ వార్... నేటి మావోయిస్టు పార్టీకి చెందిన గోపగోని ఐలన్న, గోపగోని కుమారస్వామి ల మాతృమూర్తి గోపగోని కొమురమ్మ మృతి చెందారు. గోపగోని కొమురయ్య – కొమరమ్మ దంపతులకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె కలదు. అయిదుగురు కుమారుల్లో గోపగోని ఐలన్న, గోపగోని కుమారస్వామి ఇల్లు అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. గోపగోని ఐలన్న పీపుల్స్ వార్ పార్టీలో చేరి ఉత్తర తెలంగాణ రీజినల్ కార్యదర్శిగా పనిచేశాడు. 1988లో రాజధాని హైదరాబాద్ లో అదృశ్యమయ్యారు. అప్పటి నుండి నేటి వరకు ఐలన్న ఆచూకీ తెలియలేదు. కాగా ఐలన్న కిడ్నాప్ విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంచలనంగా మారింది. ఐలన్న కిడ్నాప్ కు నిరసనగా మంథని ఎంపిపి కిషన్ నాయక్ ను, కమాన్ పూర్ ఎంపిపి రామచంద్ర గౌడ్ లను కిడ్నాప్ చేసి తర్వాత విడుదల చేశారు. చివరగా తాడిచెర్ల ఎంపిపి మలహరి రావును కిడ్నాప్ చేయడమే కాకుండా ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో నక్సలైట్ల కాల్పుల్లో మలహరి రావు మృతి చెందాడు. మొట్టమొదటిసారిగా నక్సలైట్లు ఎంపిపిని హతమార్చిన సంఘటన సంచలనంగా మారింది. ప్రభుత్వం ఈ విషయంపై ఒక కమిషన్ ఏర్పాటు చేసినప్పటికి ఇప్పటికి ఆ కమిషన్ రిపోర్టు బయటకు మాత్రం రాలేదు. ఐలన్న కిడ్నాప్ అప్పటి డిజిపి వ్యాస్ కారణమని పీపుల్స్ వార్ భావించి ఆయనను హైదరాబాద్ లో కాల్చి చంపింది. కాగా ఐలన్న కోసం ఆయన తల్లి ఆమె మృతి చెందే వరకు ఎదురుచూసిన



ఇప్పటికి ఆచూకి మాత్రం లభించలేదు. మరొక కుమారుడు గోపగోని కుమారస్వామి పీపుల్స్ వార్ లో చేరి క్రియాశీలకంగా పనిచేశాడు. 1979లో కుమారస్వామి అలియాస్ రవన్న గూడూరులో దళ సభ్యులుగా చేరాడు. దళంలో పని చేస్తున్న సమయంలోనే గ్రైనేడ్ ప్రమాదంలో ఆయన మరణించాడు. ఆమె మరొక కుమారుడు గోపగోని లింగన్న ప్రస్తుతం సామాజిక ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు.

**- తుమ్మనపల్లి లో విషాదం...**

ఇరువురు నక్సలైట్ల తల్లి కొమురమ్మ మృతి పట్ల తుమ్మనపల్లి లో విషాదం నెలకొంది. ఆమె మృతి పట్ల పలువురు ప్రజాస్వామ్యవాదులు, ఉద్యమాభిమానులు సంతాపం వ్యక్తం చేశారు.



## వినాయక మండపం వద్ద అన్నదానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద గురువారం భక్తులకు "మహా అన్నదాన" కార్యక్రమం జరిగింది. వినాయక విగ్రహానికి గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మిడిదొడ్డి రాజు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## నానో యూరియాతో రైతులకు ప్రయోజనాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



నానో యూరియాతో రైతులకు అధిక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరు సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో రైతుల కు నానో యూరియా ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా ద్రవ రూపంలో ఉండే ఎరువని, చాలా తక్కువ మోతాదులో వాడినా కూడా మొక్కలకు అవసరమైన పోషకాలను అందిస్తుందని అన్నారు. సాంప్రదాయ యూరియా (గ్రాన్యులర్ యూరియా) తో పోలిస్తే నానో యూరియాకు అనేక లాభాలున్నాయని, నానో యూరి యాను ఆకులపై పిచికారి చేయడం వల్ల మొక్కలు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తాయని అన్నారు. దీని వల్ల పంట దిగుబడి 8 శాతం వరకు పెరుగుతుందని అంచనా అని, సాంప్రదాయ యూరి యాలో దాదాపు 30-50 శాతం నత్రజని నేలలోంచి ఆవిరైపోతుందని, నానో యూరియాలో ఈ నష్టం చాలా తక్కువగా ఉంటుందని, ఇది నేరుగా మొక్కల ఆకుల ద్వారా తీసుకోబడుతుంది. తక్కువ మొత్తంలో యూరియా వాడటం వల్ల భూగర్భ జలాల్లోకి నత్రజని చేరడం తగ్గుతుందని, దీనివల్ల పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుందన్నారు. నానో యూరియా తక్కువ పరిమాణంలో అవసరం, రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయని, తక్కువ ఎరువును వాడటం వల్ల రైతులకు డబ్బు ఆదా అవుతుందని ఆయన వివరించారు.

## విద్యాసంస్థల్లో ముందస్తు గురుపూజోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

స్వర్గీయ, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం హుజురాబాద్ పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, న్యూ శాతవాహన, ఆదర్శ, న్యూ కాకతీయ, కేరళ, శస్త్ర, ఆల్ఫోర్స్, వివేకవర్ధిని, మాంటిస్సోరి, విజ్ఞాన్, టెట్రా హెడ్రాన్ తదితర పాఠశాలలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులకు ఆయా పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి, డాక్టర్ లింగారెడ్డి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా. సరళ, ఝాన్సీరాణి, డా. ఓదెలు, పల్లవి, డా. సుమలత, డా. రేణుక, డా. స్వరూప రాణి, రమ, డా. నరేందర్ రెడ్డి, డా. మహిపాల్ రెడ్డి, డా. స్వప్న, వి. వెంకటేశ్వర్లు, బి. రాజ్ కుమార్, ఎం. ప్రసాద్, విన్సెంట్ జార్జ్, నారాయణ రెడ్డి, కిరణ్ కుమార్, కోటేశ్వర్, షాజు తామస్, శ్రీనివాస్, వేణు మాధవ్ లతో పాటు పలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సతీష్ ను సన్మానించిన ఎమ్మెల్యే

**సూర్య - మానకొండూర్**



ఇటీవల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గా నియమితులైన ముక్కెర సతీష్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారా యణ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూసోషల్ మీడియా ఈ రోజుల్లో ప్రజా జీవితానికి అద్దం. పార్టీ ఆలోచనలు, అభివృద్ధి పథకాలు, ప్రజల సమస్యలపై పోరాటం, నాయకుల కృషి వంటి అంశాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనం అన్నారు. ఈ బాధ్యతను చేపట్టిన సతీష్ పార్టీ బలోపేతానికి, యువతను ఆకర్షించడానికి, గ్రామాల నుండి పట్టణాల వరకు కాంగ్రెస్ సిద్ధాంతాలను చేరవేయడానికి కృషి చేస్తాడని ఎమ్మెల్యే కు గట్టి నమ్మకం ఉందన్నారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా సోషల్ మీడియా వ్యవస్థ కాంగ్రెస్ పార్టీకి ఒక పెద్ద ఆస్తి అన్నారు. పార్టీని బలపరిచే ప్రతి యోధుడికి, ప్రతి కార్యకర్తకు ఇది ఆయుధంలాంటిదన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఈ కొత్త బృందం కృషి చేస్తుందని ఆశిస్తున్నాను అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, డిసిసి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, చలిగంటి సంపత్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, మాతంగి సహదేవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్స్‌కు ప్రమోషన్లు ఇవ్వండి

**సూర్య, హుజురాబాద్**



పోలీస్ శాఖలో పని చేస్తున్న పోలీసు కానిస్టేబుల్స్ కు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పోలీసులకు తెలంగాణ బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా చాలా మంది పోలీస్ కానిస్టేబుల్స్ కు ప్రమోషన్ రాక మానసికంగా కుమిలిపోతున్నారని అన్నారు. అలాంటి కానిస్టేబుల్స్ కు సంబంధించిన వారి సీనియార్టీని రోస్టర్ ప్రకారం గుర్తించి వారికి వెంటనే హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్లు వచ్చేలా చొరవ తీసుకోవాలని అన్నారు. ఇతర జిల్లాలకు బదిలీ అయిన వారికి ప్రమోషన్లు వచ్చాయి కానీ అదే జిల్లాలో పని చేస్తున్న పలువురికి ప్రమోషన్లు రాలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలన్నారు.

## గురువు కృషి వెలకట్టలేనిది

**సూర్య, మెట్‌పల్లి:-**



విద్యార్థులను క్రమశిక్షణలో తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిది అని సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు బిజ్జారపు మురళి, వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు బిజ్జారపు నవీన్ లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సరస్వతి శిశు మందిర్ లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను ముఖ్య అతిథిగా హాజరైన నవీన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్ది, వారి భవిష్యత్తుకు బాటలు వేసేది గురువులే అని. వారు బాల్యంలో నేర్పిన విద్యా బుద్ధులతో ఉన్నత స్థానాల్లో ఉండడం సంతోషదాయకం అని ప్రతి ఒక్కరూ గురువు లను గౌరవించాలని అన్నారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా నిర్వహించిన కార్యక్రవ ంలో విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో విద్యార్థులకు పాఠాలు బోధిం చగా. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ గౌరవ అధ్యక్షుడు పోహార్ తుకారం, కార్యదర్శి గాజంగి రామకృష్ణ, సహాయ కార్యదర్శి బచ్చు రవితేజ, మాతాజీ లు లావణ్య, పూజిత, రాష్మిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

**- ప్రభుత్వం హామీ ఇచ్చిన 4000 రూపాయల పించన్ ఇవ్వాలని డిమాండ్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ఈరోజు బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు బీడీ కార్మికుల సంఘం తెలంగాణ బీడీ, సిగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక స్తూపం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తీసి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా నాయకురాలు సూరం పద్మ మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఎన్నికల సమయంలో 4000 రూపాయలు పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, 1000 బీడీలకు 800 రూపాయల వేతనం ఇవ్వాలని అన్నారు 200 బీడీల కట్టింగ్ యాజమాన్యం నిలిపివేయాలని డిమాండ్ చేశారు,PF తో సంబంధం లేకుండా పింఛన్ ఇవ్వాలని అన్నారు,నాణ్యమైన ఆకు,తాంబకు ఇవ్వాలని అన్నారు,బడి కార్మికుల పిల్లలకు రావాసిన ఫెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు,జిల్లా కేంద్రంలో ఏసీ హాస్పటల్ ఏర్పాటు చేయాలనీ అన్నారు ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమనికి cpim జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మద్దత్తు తెలిపారు,నాయకులు సురేష్, సులోచన,లాస్య, నవనీత,అన్నారం లక్ష్మి, సుజాత,రేణుక, లింబావ్వ పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం

**సూర్య, జగిత్యాల టౌన్**

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి జగిత్యాలలో రసాయన శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నీలి వాసవి ఈ సంవత్సరం ఉత్తమ అధ్యాపక పురస్కారానికి ఎంపికైనట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. వీరు 2004 నుంచి అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్నారు . వీరు నిర్మల్ జిల్లా ఖానాపూర్ గ్రామంలో జన్మించారు. వీరు జవహర్ నవోదయ విద్యాలయం సిర్పూర్ కాగజనగర్ నందు ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు, నిజామాబాద్ లోని మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ వరకు విద్యాభ్యాసం చేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.యస్.సి రసాయనశాస్త్రం లో పట్టా సంపాదించారు. సి యస్ ఆర్ నెట్ పరీక్షలో ఉత్తీర్ణులై 2004 లో ఏ పి పి యస్ ద్వారా జూనియర్ లెక్చరర్ గా ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ఖానాపూర్ లో నియామకం పొందారు. తదుపరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ కోరట్ల (బాలికలు) నందు పనిచేశారు. 2010 లో ప్రమోషన్ ద్వారా డిగ్రీ కళాశాల అధ్యపకురాలిగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో, 2018 నుండి 2024 వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల లో పనిచేశారు 2021 లో ప్రొఫెసర్ నసీం మేడమ్ గారి పర్యవేక్షణలో "నిజామాబాద్ భూగర్భజలాలు నేలపై ఘన వ్యర్థాలు లీకేట్ ప్రభావం:సుస్థిరమైన నిర్వహణకు మార్గాలు" అనే అంశంలో సిద్ధాంత వ్యాసం సమర్పించి తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందారు ప్రస్తుతం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి జగిత్యాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులను నిర్వర్తిస్తున్నారు. అధ్యాపక వృత్తిలో రాణిస్తూనే రసాయనశాస్త్రంలో అంతర్జాతీయ, జాతీయ,



శాస్త్రీయ పత్రికలలో 15 పరిశోధన పత్రాలు ప్రచురించారు శాతవాహన విశ్వవిద్యాలయం తో పాటు వివిధ విశ్వవిద్యాలయాలు మరియు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అనేక సెమినార్లలో పాల్గొని దాదాపు 30కి పైగా పరిశోధన పత్ర సమర్పణలు చేశారు.ఇతర స్వయంప్రతిపత్తి డిగ్రీ కళాశాలలో రసాయనశాస్త్ర పాఠ్యప్రణాళిక సంపాదకమండలి సభ్యులుగా పని చేస్తున్నారు. డాక్టర్ నీలి వాసవి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారానికి ఎంపిక కావడం అభినందనీయం అంటూ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రమోద కుమార్, వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సంగీతారాణి కళాశాల అధ్యాపకులు రహీం, వరప్రసాద్ రాష్ట్ర డిగ్రీ కళాశాల అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే సురేందర్ రెడ్డి, యూనియన్ బాధ్యులు డాక్టర్ ఏ శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## గణేష్ నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గణేష్ నిమజ్జనం సమయంలో పూర్తి స్థాయిలో జాగ్రత్తలు పాటించాలని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎస్సై కొట్టె ప్రసాద్, ఎంపీ డీవో గంగాల లలిత అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్‌ను పరిశీలించారు. శుక్రవారం నిమజ్జనం సందర్భంగా రిజర్వాయర్ను పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిమజ్జనం చేయాలని అన్నారు. గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు పహరా ఉండాలని వేరే వ్యక్తులను కాకుండా గజ ఈతగాళ్లే నిమజ్జనం చేయాలని అన్నారు. నిమజ్జనానికి తెచ్చే వాహనాలను సీరియల్ ప్రకారంగా ఒకదాని వెంట మరొకటి పంపించాలని పేర్కొన్నారు. అలాగే రాత్రివేళ పెద్దలైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని రిజర్వాయర్ లో నీరు ఎక్కువగా ఉండటం వల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వారి వెంట ఎన్ పి డి సి ఎల్ ఏ ఈ అశోక్ కుమార్ ఆర్ ఐ ప్రవంతి, ఇన్చార్జి ఎంపీఓ అల్వాల మారుతి,గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, కారోబార్ భీమరాజు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఏలువక సతీష్, ఎలక్ట్రీషన్ పిడుగు శంకర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య, మల్యాల**

మల్యాల మండలంలోని నూకపల్లి ఆదర్శ పాఠశాల లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు అలాగే తక్కళపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో లంబాడి పల్లి పాఠశాలలో ముందస్తు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ జయసింహా రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం అన్వేషిస్తూ విద్యాభివృద్ధికి సమాజాభివృద్ధికి కీలకమైన వారని ఉపాధ్యాయుల వృత్తి చాలా గొప్పనైనదని అన్నారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిత్య ప్రధానోపాధ్యాయులు కరీం కె రవీందర్ సంధ్యారాణి రమాదేవి సుజాత పుష్పలత లావణ్య విఠల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు.

**- సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తలు**

**సూర్య, జగిత్యాల**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ పుట్టిన రోజు వేడుకలను బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. తదుపరి ఎల్ రమణ క్యాంప్ కార్యాలయంలో %దీ=ూ% పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది శ్రీ వాల్మీకి ఆవాసంలో పిల్లలకు ఒక్కరోజు భోజన నిర్వహణ ఖర్చులు, పండ్ల పంపిణీ చేశారు. అనంతరం 7వ వార్డు గౌతమి నగర్ లో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసి,7వ వార్డు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ , ఉపాధ్యక్షులు వొళ్ళెం మల్లేశం, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, తాజా మాజీ కౌన్సిలర్లు అవారి శివకేశరి బాబు, దేవేందర్ నాయక్ రాథోడ్, ప్యాక్ చైర్మన్ అయిల్నేని సాగర్ రావు,అల్లాల దామోదర్ రావు,వొళ్ళాల గంగాధర్ , దయ్యాల మల్లారెడ్డి,కోరుకంటి రాము,వనమాల నిరంజన్, గడ్డం లక్ష్మీపతి, నవ్వోత్ రవీందర్, బుర్ర శ్రీధర్ గౌడ్, చెని తిరుపతి, గంగిపల్లి వేణుమాధవ్ , గంగిపల్లి శేఖర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, మైనారిటీ నాయకులు ఆసిఫ్, ,%దీ=ూ% పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ రాజన్న ఆలయంలో ఎమ్మెల్సీ రమణ జన్మదిన వేడుకలు

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్సీ రమణ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవాల కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు, మండల ప్రధాన గంగారెడ్డి సాయి సత్యం రావు, బైరి మల్లేష్ యాదవ్, భాస్కర్ నాయ, సుమన్ నాయక్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో సహస్ర దీపాలంకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని శ్రీనగర్ గణేశుని వద్ద సహస్ర దీపాలంకరణ మహిళలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ గణేశుని వద్ద ఉదయం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గణేష్ ని వద్ద పూజలు నిర్వహించారు. రాత్రి మండ పంలో సహస్ర దీపాలంకరణ చేసి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. మరో రెండు రోజులపాటు పూజలు నిర్వహించనున్నారు. ఈనెల 5న గణేశ నిమజ్జనం చేయనున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారం పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డా. గొల్లపెల్లి గణేశ్ ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపిక చేసింది. గత 10 సంవత్సరాల నుండి విద్యార్థులకు చేస్తున్న సేవలకు గణేశ్ కు ఈ అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్రాల సుధాకర్..

**సూర్య, మెట్‌పల్లి:-**



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పట్టణానికి చెందిన గుర్రాల సుధాకర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకున్నారు. మల్లాపూర్ మండలం ఫ్యాక్టరీ చిట్టాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుర్రాల సుధాకర్ కు మండల వనరుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. దామోదర్ రెడ్డి సన్మానించి అవార్డును అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ అవార్డును అందుకోవడం పట్ల మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1992, 1993 పదవతరగతి విద్యార్థులు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ. సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**




వీణవంక మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీణవంకలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీణవంకలో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడేనని అభివర్ణించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పడం తమకు దేవుడిచ్చిన వరంగా భావిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు, ఉపన్యాసాలు, పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రద్దు బదులు వివాదంపై విచారణ

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడు గ్రామ పంచాయతీ భూ వివాదం రద్దు బదులు పై, అదే గ్రామానికి చెందిన సాదుల పాపయ్య పూర్వీకులు ఇచ్చిన రద్దు బదులు పిర్యాదు పై గురువారం డి ఎల్ పి వో వేణు గోపాల్ విచారణ జరిపారు.భూమికి సంబంధించిన గ్రామ పంచాయతీ కి రికార్డ్ లను పరిశీలించారు. ఆయన తో ఎం పో వో కిరణ్ పంచాయతీ కార్యదర్శి అంజలి లు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గె(పి)లుపు ధీమా

## - మరో సారి కాగ్రెస్‌దే గెలుపు - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి భరోసా

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందుర్తి,ఒగ్గపూర్, గునుకులపల్లే గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపుల నరేందర్, ఎంద్రా అనిల్, కూన బాలయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అంగన్వాడీలు స్కూల్ కిచెన్ షెడ్లు అదనపు భవనాలు, సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్, గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు మరియు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్న క్రమములో రాబోయే స్థానిక ఎలక్షన్లలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎలక్షన్లు కావచ్చు, సర్పంచి ఎలక్షన్లే కావచ్చు, గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, స్థానిక ఎన్నికల్లో బి.ఆర్.ఎస్,



బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలు ఒక తాటికి రావాలని, మన కాంగ్రెస్ ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక మన కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల పాలు చేస్తున్న వాళ్లకు గుణపాఠం చెప్పాలని మరోసారి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొడిగె పర్శ రాములు , ఎండి కుతుబ్బుద్దీన్, మండల ఉపాధ్యక్షులు ,అందే సురేష్ , టాకూర్ నరేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే మేకల పర్శరాములు ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి షాబోద్దీన్, , మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల బిక్షపతి , గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య , వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, ఎలగందుల లక్ష్మణ్ , రాజయ్య ,తాజా మాజీ ప్రతినిధులు ,పుల్లురి రాజు ,మండల సీనియర్ నాయకులు. గజ్జల రాములు ,వెంకన్న బాలకృష్ణ చారి , కవ్వంపల్లి సంజీవ్, కత్తా తిరుపతి, అందే బాబు , డా.రాజేందర్ , బద్దం నారాయణరెడ్డి , గడ్డం శ్రీనివాస్ రెడ్డి బద్దం రాజిరెడ్డి , బాల్ రెడ్డి ,జగ్గారెడ్డి ,కమలాకర్ రెడ్డి వెన్నం రాజిరెడ్డి , విష్ణుమాచారి ,అందే సదానాథం ,మండల యువజన నాయకులు జిల్లెల్ల రమేష్ , బోయిని ప్రశాంత్, కవ్వంపేల్లి శ్రీనివాస్ ,ప్రకాష్ ,కార్తిక్ ,రంజిత్ , రామ్ ,లింగమూర్తి. బోగ్గుట్ల లింగమూర్తి , మంద లక్ష్మణ్ ,బొడ్డు ప్రశాంత్ , రాజమల్లు, బొడిగె మోహన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులను ఆదర్శ వంతులుగా తీర్చిదిద్దేది గురువులు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహిం చుకున్నారు ఈ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా పనిచేసి, స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ గురువు అంటే మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యా యుడు అర్థం అని,విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి,స్ఫూర్తిదాయకమైన వ్యక్తి,మన జీవితంలో గురువు అని అన్నారు.జ్ఞానాన్ని అందించడమే కాకుండా,అజ్ఞానాన్ని తొలగించి,సరైన మార్గంలో నడిపించేది. గురువులని, మార్గదర్శకత్వం,విలువల పట్ల అవగాహన,నైపుణ్యాల అభివృద్ధికి సహాయ పడుతుందని,వ్యక్తిగత ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి,అనిత,యజ్ఞశ్రీ, రాజేష్, ఉపాధ్యాయులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంకు సర్వం సిద్ధం

### -నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### - ఎస్ఐ తిరుపతి

**సూర్య, వీణవంక**



ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. గురువారం పరిసర ప్రాంతాలను సందర్శించి నిమజ్జనం కొరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలోని చెక్ చెక్ డ్యామ్ ను సందర్శి ంచి పనులను పరిశీలించారు. మండలంలోని ఉన్నటువంటి ఆయా గ్రామాల చెరువులను పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏమైనా ఇబ్బంది కలిగినట్లయితే తమకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. వినాయక మండపాలు నిమజ్జనానికి వెళ్లే రహదారిలో విద్యుత్తు, రోడ్లు సరిగా చూసుకొని నిమజ్జనం చేసుకోగలరని అనే పలు సూచనలు అందించారు. నిమజ్జనం ప్రదేశాలలో తగిన ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి, ఎంపిఓ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల పై అవగాహన

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



పింఛన్ల పంపిణీలో పారదర్శ కంగా చేయాలని, అసలైన లబ్ధిదారులకు పింఛన్లు అందేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారుల పై ఉన్నాదని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మున్సిపాల్ వార్డు ఆఫీసర్లు, పంచాయితీ సెక్రటరీలు, పోస్టల్ డిపార్ట్మెంట్ బి. పి. యం. లు చేయూత పెన్షన్ సెక్షన్ అధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వివిధ రకాల చేయుత పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇట్టి పింఛన్లు అసలైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా, అలాగే పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపిణీ చేసే ప్రక్రియ కూడా సక్రమంగా పంపిణీ అయ్యేలా చూడాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత మాట్లాడుతూ జిల్లా లో 2,21847 ల పింఛన్ల పంపిణీ జరుగుతుందని, 48 కోట్ల రుపాయలు ప్రతి నెల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరన్ మాట్లాడుతు పోస్టఫీస్ ద్వారా 26438 పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, పింఛన్లు తీసుకునే వారిలో చనిపోయిన వారు ఉంటే వెంటనే గుర్తించి వాటిని తొలగించాలని అన్నారు. సెర్ప్ అదనపు ప్రాజెక్టు అధికారి పి. సునీత, జిల్లా పెన్షన్ అధికారి నాగేశ్వర్ రావు, జిల్లా సెర్ప్ అధికారులు,ఆయా శాఖల మండల స్థాయి, గ్రామ స్థాయి అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి లో ఒబేరాన్ పిచికారి చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలంలో గల పెంచికలపేట గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట క్షేత్రాలను సందర్శించారు. ఆకునల్లి ఆశించిన వరి పైరు గమనించినట్లయితే ఆకులపై ముదురు గోధుమ నుండి పసుపు రంగులోకి పౌడర్ చల్లిన విధంగా మచ్చలు ఏర్పడతాయి. దీని ఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఆకులు పండు వారి పత్రహరితాన్ని కోల్పోయి పైరు పసుపు నుంచి ముదురు గోధుమ రంగులోకి మారుతుందని, ఇట్టి ఆకునల్లి ఆశించిన పైరును గమనించినట్లయితే ఆకుల పై నల్లి పురుగులు చాలా చిన్నవిగా కదులుతూ కనిపిస్తాయని తెలిపారు. దీని నివారణకు గాను రైతు సోదరులు ఒబెరాన్ వంటి మందులను 1 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పైరుపై పిచికారి చేయాలి. అదేవిధంగా కాండం కుళ్ళు ఆశించిన లక్షణాలు గమనించడం జరిగింది. దీని నివారణకు గాను హెక్సా కొనజల్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూనారం హెడ్ఏఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త డా.బి.సతీష్ చంద్ర, అగ్రనమి శాస్త్రవేత్త డా.ఈ.రజినీకాంత్,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం పెథాలజీ ప్లాంట్ శాస్త్రవేత్త ఎం.రాజేంద్రప్రసాద్, కమాన్పూర్ మండల వ్యవసాయ అధికారి జి. రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నివారణపై అవగాహన కలిగి ఉండాలి

### - ఎస్ఐ తిరుపతి

**సూర్య, వీణవంక**



సైబర్ నేరాల నివారణపై యువ త అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు సైబర్ నేరాలు నివారణ, సైబర్ భద్రత అవగాహన పై ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్ది సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని యువతకు వివరించారు. యువత ఎక్కువగా సోషల్ మీడియా, ఆన్ లైన్ గేమ్స్, బ్యాంకింగ్ యాప్ లు, డిజిటల్ లావాదేవీలను వినియోగిస్తున్నందున వారిని టార్గెట్ చేస్తూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క యువత సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ లేదా www.cybercrime.gov.inవెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. తక్షణం సమాచారం ఇవ్వడం వలన బాధితులు తమ డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. సైబర్ సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, సూచనలను గమనించి ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## ముందస్తుగా ఘనంగా ఉపాధ్యాయ వేడుకలు

**సూర్య, వీణవంక**



ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక లో గురువారం ముందస్తుగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన జయంతి, సేవల గురించి విద్యార్థు లకు పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మాణం జరుగుతుందని, విద్యా ర్థులు క్రమశిక్షణతో మెలిగి సమయపాలన పాటించాలని, అభివృద్ధి దిశలో పయనించాలని కోరారు. తాను కొవ్వొత్తి లాగా కరిగి విద్యార్థుల జీవితాలలో విజ్ఞానమనే వెలుగు నింపే వారే ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులందరికి విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు సిహెచ్ భాస్కర్, కత్తెరశాల, సుమలత, కల్పన, కరుణ, జైపాల్ రెడ్డి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్కల్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, వీణవంక**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 140 మందికి ఆసుపత్రి వైద్యులు ప్రవీణ్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బిపి, ఈసిజి పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ కోర్కల్ గ్రామ ప్రజలకి సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటి సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. రాజు, కొమురయ్య, ఎల్లయ్య గౌడ్, నాసర్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.




## ఓసీపీ-2 లో ఓబీ టెండర్లు దక్కించుకున్న సి-5 కంపెనీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఓబీ పనులను సి-5 కంపెనీ దక్కించుకుంది. జూలై లో టెండర్లు పిలిచారు. 673 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ(మట్టి) తీయడానికి యాజమాన్యం టెండర్లు పిలిచింది. ఓసీపీ-2 ప్రాజెక్ట్ మూత పడుతుంది అనే క్రమంలో జీఎం నరేంద్ర సుధాకరరావు ప్రత్యేక చొరవతో 88 ఎకరాల భూసేకరణ చేశారు. దీంతో ఈ ప్రాజెక్టు కు 10 సంవత్సరాల మహర్దశ పట్టిందని చెప్పవచ్చు. ఈ 88 ఎకరాల భూమిలో 2500 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తో పాటు 130 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇక 3 సంవత్సరాలలో ఈ ఓబీ తీయవలసి ఉంటుంది. ఈ ఓబీ తీస్తే 90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది.

# పేదల పక్షాన పోరాడిన మహానుభావుడు సురవరం సుధాకర్ రెడ్డి

## - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

సూర్య కరీంనగర్

సమాజ హితం కోసం, పేద ప్రజల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత కమ్యూనిస్టు నేత సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. సభలో పాల్గొన్న నేతలు సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వుట్కూరి నరేందర్ రెడ్డి, సిపిఎం



జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ సురవరం విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు ఉద్యమంలో అడుగుపెట్టారని, పార్టీ రాష్ట్ర, జాతీయ స్థాయిలో కీలకపాత్ర పోషించారని, పేదల కోసం న్యాయవాద వృత్తిని వదిలారని, తెలంగాణ ఉద్యమం, విద్యుత్ పోరాటం వంటి ప్రజా ఉద్యమాల్లో ముందుండి పోరాడారని, పార్లమెంట్ సభ్యుడిగా కూడా ప్రజల సమస్యలను బలంగా లేవనెత్తారని గుర్తు చేశారు. "సిపిఐ బలోపేతమే సురవరం కు నిజమైన నివాళి" అని నేతలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహా ఆలపించిన విప్లవ గేయాలు అందరిని ఆలోచింపజేశాయి. సంస్మరణ సభలో పొనగంటి కేదారి, అందె స్వామి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మి, బత్తుల బాబు, నాగెల్లి లక్ష్మా రెడ్డి, పిట్టల సమ్మయ్య, ఉమ్మెంతల రవీందర్ రెడ్డి, బండ రాజిరెడ్డి, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, గోవిందుల రవి, చొక్కల శ్రీశైలం, పైడిపల్లి రాజు, చాడ శ్రీధర్ రెడ్డి, అందె చిన్న స్వామి, న్యాలపట్ల రాజు, కంది రవీందర్ రెడ్డి, బీర్ల పద్మ, కొట్టే అంజలి, బామండ్లపెల్లి యుగేందర్, మచ్చ రమేష్, కాంతాల అంజిరెడ్డి, రామారపు వెంకటేష్, తెరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

సూర్య, సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ మండలం లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137వ జయంతి వేడుకలను నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యా య వృత్తి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించారని విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల కరస్పాం డెంట్ చదువు వెంకట్ రెడ్డి తెలియజేశారు. ఉపా ధ్యాయ వృత్తి అనేది ఎంతో పవిత్రమైనదని, సమాజం మొత్తం కూడా ఉపాధ్యాయ లను గౌరవిస్తుందని అన్నారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని అంటారన్నారు. తల్లిదండ్రుల తర్వాత పూజించ బడేటువంటి ఏకైక వ్యక్తి ఆచార్యులే అని, అందుకే ఆచార్య వృత్తి అనేది ఎంతో పవిత్రమైనదని, దీనిని కాపాడేటువంటి బాధ్యత మనందరి పైన ఉందని చిన్నారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయ బృందం ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, ప్రియాంక, జేబా, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు

## 21 రకాల ప్రసాదాలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు

సూర్య, వీణవంక

21 రకాల ప్రసాదాలతో వినాయకుడికి ప్రత్యేక పూజల కార్యక్రమం గురువారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా మండపాలను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. వివిధ మండపాలలో విభిన్న రూపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు.. భక్తుల విశేష పూజలను అందుకుంటున్నాడు. మండపాల్లో నిర్వాహకులు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హిందూ సనాతన ధర్మంలో వినాయకుడుని ఉండ్రాళ్ల ప్రియుడని, నైవేద్య ప్రియుడని అంటూ ఉంటారు. అందుకే భక్తులు ఏడాదికి ఓసారి వచ్చే వినాయక చవితి ఉత్సవాల్లో స్వామివారి ప్రసాదానికి ఏ లోటూ లేకుండా చూసుకుంటారు. స్వామి వారికి ఇష్టమైన ఉండ్రాళ్ల పాయసంతో పాటు.. వివిధ రకాలైన ఫలాలు సమర్పించి ఆ విఘ్నేశ్వరుడిని ఆరాధిస్తారు. ప్రతిరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం చేస్తూ.. గణపతిని పూజిస్తున్నారు. లంబోదరునికి 21 రకాల ప్రసాదాలను నైవేద్యంగా మహిళా భక్తులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.






## ఘనంగా ముగిసిన బీమా వారోత్సవాలు

సూర్య కరీంనగర్

జాతీయ బీమా సంస్థ ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవం సెప్టెంబర్ 1 నుండి నాలుగు రోజులుగా జరిగిన బీమా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ముగింపు సమావేశంలో ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ మాట్లాడుతూ ఈ నాలుగు రోజులు ఉద్యోగులు అధికారులు ఏజెంట్లు ఒక జట్టుగా ఏర్పడి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని అభినందించారు. తొలి రోజున డాక్టర్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా రావడం మన ఎల్ఐసి కి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించడం విశేషమని తెలిపారు. రెండవ తేదీన అంబేద్కర్ స్టేడియంలో మెడికల్ క్యాంప్ నిర్వహణకు మెడికవర్ హాస్పిటల్ సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. అదేరోజు సాయంత్రం దాదాపు 300 మంది అధికారులు ఉద్యోగులు ఏజెంట్లు కరీంనగర్ ప్రధాన వీధుల గుండా నిర్వహించిన ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకర్షించిందని తెలిపారు. అలాగే ఉద్యోగులకు నిర్వహించిన పోటీలలో ఎక్కువ సంఖ్యలో ముఖ్యంగా మహిళలు పాల్గొని విజయవంతం చేశారని వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం అయ్యేలా కృషి చేసిన వివిధ కమిటీల సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమాల కవరేజీని పత్రికలలో చానల్లల్లో ప్రచురించిన ప్రసారం చేసిన ప్రెస్ జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్ సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా డివిషనల్ మేనేజర్లు నారాయణ స్రవంతి రఘు తో పాటు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిటీ సెంట్రల్ లో భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్ నెలకొల్పిన వినాయక మండపం వద్ద గురువారం మహాశివునికి భక్తులు మహా రుద్రాభిషేకం శాస్త్రోత్కంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి శరత్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదానుసారం రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక మంటప చైర్మన్ క్యాస ఉపేందర్, శోభారాణి, మరాటి శ్రీనివాస్ క్యాస కృప, రేవతి రాధిక కేదారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్స్ పనులు ప్రారంభం

సూర్య, జమ్మికుంట రూరల్



గ్రామాల్లో మరింత అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. జమ్మికుంట మండలలో ని మాచనపల్లి గ్రామంలో రెండు ప్రధాన కూడళ్ల వద్ద హైమాక్స్ లైట్స్ పనులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అడిగిన వెంటనే లైట్స్ మంజూరు చూపించినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు, ఉపాధ్యక్షులు బొలవేనా శంకర్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, ఉమ్మడి రవీంద్ర చారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు విరాళాలు అందించిన మాజీ సర్పంచ్

సూర్య, సెంటినరీ కాలనీ



రత్నాపూర్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ పీవీరావు వినాయక మండపాల వద్ద విరాళాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. యాదవ సంఘం-రూ. 1500/-, రామాలయంలో-రూ. 1500/-, విశ్వకర్మ వాడ-రూ. 1500/-, మెయిన్ రోడ్డు వట్టం శ్రీనివాస్ కిరణం వద్ద -రూ. 1500/-, అబ్బ చంద్రయ్య ఇంటిదగ్గర-రూ. 1500/-, సింగరవేన రవి ఇంటివద్ద-రూ. 1500/-, బెజ్జాల వాడ-రూ. 1500/-, ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్-రూ. 1500/-, అంబేద్కర్ భవన్-రూ. 1500/-, సంజీవ్ నగర్-రూ. 1500/-, నాగేపల్లి ఎక్స్ యూనియన్ బ్యాంక్ పక్కన-రూ. 1500/-, నాగేపల్లి ఎక్స్ రోడ్ కాణిపాక విగ్రహం-రూ. 1500/-, రాంనగర్ ట్యాంక్-రూ. 1500/-, రాంనగర్ చౌరస్తా-రూ. 1500/-, రాంనగర్ రాజు చికెన్ ఇంటిదగ్గర-రూ. 1500/-, రాంనగర్ టవర్ లైన్ -రూ. 1500/-, లధ్నాపూర్/లక్ష్మీ నగర్ ప్లాట్లు-రూ. 1500/-, సి-2 క్వార్టర్స్ లో-రూ. 1500/-, పన్నూరు యాదవ సంఘము-రూ. 1500/-, రత్నాపూర్-(నాగేపల్లి) మార్కండేయ విగ్రహం వద్ద-రూ. 1500/-లు అందించారు.

## మట్టి గణపతుల నిర్వాహకులకు పర్యావరణ రక్షక్ సేవ పురస్కారాలు

సూర్య, రాయికల్



ప్రజా చైతన్య వేదిక అధ్వర్యంలో నిర్వహించనున్న మండల స్థాయి పర్యావరణ రక్షక్ సేవ అవార్డులు అందజెయ్యనున్నామనీ ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ చింతకుంట సాయికుమార్ తెలిపారు. రాయికల్ మండల వ్యాప్తంగా మట్టి గణపతి విగ్రహాలు ప్రతిష్టించిన యువజన, కుల సంఘాలను పర్యవరణ్ రక్షక్ సేవా అవార్డులు అందజేయనున్నట్లు, వివిధ ప్రకృతి రక్షణ, ప్లాస్టిక్ నివారణకు కృషి చేస్తున్న సామజిక సేవకులను కూడ ఇట్టి అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు అని, వివరాలను వాట్స్ అప్ ద్వార 9849909634 నెంబర్ కు పంపించగలరనీ ఆయన తెలిపారు.

## గణపతి నిమజ్జనం ఏర్పాట్ల పై సమావేశం

సూర్య ఎలిగేడు



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్య లయంలో గురువారం జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష గారి ఆదేశాల మేరకుడి ఎల్ పి వో వేణు గోపాల్ ఎం పి డి వో భాస్కర్ రావు, తహసీల్దార్ యాకన్నా లు గణపతి నిమజ్జనం ఏర్పాటుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గణపతి నిమజ్జనం సందర్భంగా లైటింగ్, గజ ఈతగాళ్ళు, బారికేడింగ్ ఏర్పాట్లు, నిమజ్జనం స్థలంలో మార్కింగ్, గణేష్ నిమజ్జనం రాత్రి 10.00 లోపు పూర్తి చేయాలని చర్చించారు. శానిటేషన్ పనులు పూర్తి చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సంబందించిన అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మధుకర్, 12 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మెడికల్ ఆఫీసర్ నిస్సి క్రిష్టాన, విద్యుత్ ఎ ఈ సంపత్ రెడ్డి, లైన్ లైన్ ఇన్స్పెక్టర్ సూర్య నారాయణ, లైన్ మెన్లు మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుళ వృత్తులను తనలో ఇముడ్చుకున్న

# బహుముఖ ప్రజ్ఞాశాలి గురువు

"గురువు లేకుండా విద్య లేదు,విద్య లేకుండా వెలుగు లేదు,వెలుగు లేకుండా జీవితం లేదు" అన్న వాక్యం గురువు యొక్క ఔన్నత్యాన్ని .గురువు అనగానే మన కళ్ళముందు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తిగా మాత్రమే ఊహిస్తాము,కానీ విద్య అనే జ్యోతిని వెలిగించి సమాజాన్ని జ్ఞానకాంతులతో నింపేది గురువే.గురువు విద్యార్థులను సన్మార్గంలో నడిపే మార్గదర్శకుడు,మానవతా విలువలు నాటే కర్త,సమాజాన్ని తీర్చిదిద్దే శిల్పి.విద్యార్థుల జీవితానికి దీప స్తంభం,చీకటిలో దారి చూపే వెలుగు రేఖ.విద్యార్థి కన్నీటి వెనక ఉన్న బాధను చదివే వ్యక్తి.మట్టిని అందమైన విగ్రహంగా మలిచినట్లే అజ్ఞానంలో ఉన్న శిష్యుని విజ్ఞానవంతుడిగా మార్చే మహత్కర్త.విజయానికి దారి చూపే మార్గదర్శి,విలువలకు జీవం పోసే సంస్కర్త.సమాజాన్ని నిలబెట్టే ఆత్మ.ఒక విద్యార్థి మారితే కుటుంబం మారుతుంది.కుటుంబం మారితే సమాజం మారుతుంది.సమాజం మారితే దేశం వెలుగుతుంది.ఆ మార్పుకు మార్గదర్శకుడు గురువే.గురువు బహుముఖ ప్రజ్ఞాశాలి.ఒకేసారి బోధకుడు,మనోవైద్యుడు, స్నేహితుడు,మార్గదర్శి, తల్లిదండ్రి,సమాజ శిల్పి ఇన్ని పాత్రలను తనలో ఇముడుచుకుని,సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసే మహోన్నత వ్యక్తిత్వం గురువే.

### - గురువు - బోధకుడే కాదు, జీవన శిల్పి

తరగతి గదిలో బ్లాక్‌బోర్డు ఎదుట నిలబడి పాఠాలు చెప్పే గురువు కళ్లలో కేవలం అక్షర జ్ఞానం కాదు, భవిష్యత్తు స్వప్నాలు కనిపిస్తాయి.ఆయన చేతులు పుస్తక పుటలు తిప్పినా,నిజానికి ఆయన తిప్పేది విద్యార్థి జీవిత పుటలు.ప్రతి గుణపాఠం వెనుక ఒక విలువ,ప్రతి ఉదాహరణ వెనుక ఒక జీవన సత్యం దాగి ఉంటుంది.

### - గురువు - మనసులను మలచే మనోవైద్యుడు

ఈ రోజు విద్యార్థులు సాంకేతికతలో మునిగిపోయి ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్నారు. ఒక చిన్న అపజయం ఎదురైతే ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారు.అలాంటి సందర్భంలో గురువు వారిని ఆత్మవిశ్వాసం అందించి ఇచ్చి "పరాజయం అంతిమం కాదు, ది విజయానికి పునాదే" అని నమ్మకం నూరిపోస్తాడు. విద్యార్థి కళ్ళలో కన్నీళ్లు మెరుస్తుంటే,వాటిని తుడిచే చేయి గురువుదే.ఇది గురువు వైద్యుడి హృదయం.

### - గురువు - నమ్మకమైన స్నేహితుడు

విద్యార్థి మనసులోని గోప్యమైన బాధలను, కలలను వినే వ్యక్తి ఎల్లప్పుడూ గురువే. తల్లిదండ్రులకు చెప్పలేని విషయాన్ని గురువుతో పంచుకుంటారు.గురువు ఆ రహస్యాన్ని గౌరవిస్తూ, పరిష్కారం చూపుతూ నిజమైన స్నేహితుడిగా నిలుస్తాడు. "విద్యార్థి చీకట్లో మెలకువగా ఉండే దీపం గురువు స్నేహమే".

### - గురువు - మార్గదర్శి, మార్గనిర్దేశకుడు

జీవితంలో ఎటు వెళ్లాలో తెలియని విద్యార్థికి గురువు చూపే దారి చీకట్లో తారకమాలికలా ఉంటుంది. వృత్తి ఎంపికలోనూ,జీవన విధానంలోనూ,విలువల సాధనలోనూ ఆయనే మార్గదర్శి.చరిత్ర సాక్షిగా చూడండి %-% మహాత్మా గాంధీకి గోకలే,ఏకలవ్యుడికి ద్రోణుడు,వివేకానందుడికి రామకృష్ణ పరమహంస వీరందరికి గురువులే దారి చూపారు.



### - గురువు - తల్లిదండ్రిలా ఆప్యాయుడు

విద్యార్థి తప్పు చేస్తే ప్రేమతో సరిదిద్దే క్రమశిక్షణా దండం గురువు చేతిలో ఉంటుంది. అదే సమయంలో ప్రేమతో అక్కున చేర్చుకునే హృదయం కూడా ఆయనకే ఉంటుంది.తల్లిదండ్రి శరీరానికి జీవం ఇస్తే, గురువు ఆత్మకు వెలుగు ఇస్తాడు.తల్లిదండ్రులు శరీర శిల్పులు అయితే,గురువు జీవన శిల్పి.

### - గురువు - సమాజ శిల్పి

గురువు చేతిలో పెన్సిల్ పట్టే చిన్నవాడు రేపు శాస్త్రవేత్త కావచ్చు,నాయకుడు కావచ్చు,వైద్యుడు కావచ్చు, కవి కావచ్చు.ప్రతి వృత్తి వెనుక ఒక గురువు శ్రమ దాగి ఉంటుంది.తరగతి గదిలో ఆయన వేసే చిన్న విత్తనం రేపటి సమాజానికి పెద్ద వృక్షంగా మారుతుంది. గురువు నిజంగా బహుముఖ ప్రజ్ఞాశాలి %-% ఎందుకంటే ఆయనలోనే అన్ని వృత్తుల పునాది దాగి ఉంటుంది.గురువు ఒక బోధకుడే కాదు,ఆయన జీవన యాన రచయిత.ఆయన మాటలు పుస్తక పుటల్లో కాకుండా విద్యార్థి హృదయంలో ముద్రపడతాయి. "గురువు తనలో బహుళ వృత్తులను మిళితం చేసుకున్న వాడు, తనను తాను త్యాగం చేసి, వేలమందిని వెలుగుల మార్గంలో నడిపించే జ్యోతి."ఆయన పాఠాలు బోధించే బోధకుడే కాదు,జీవన పాఠాలను నేర్పించే మానవతావాది కూడా.ఒక క్షణంలో వైద్యుడిలా మనసును నయం చేస్తాడు,మరో క్షణంలో తల్లిదండ్రిలా ఆప్యాయతనిస్తాడు, మరికొన్ని సార్లు స్నేహితుడిలా మెలిగిపోతాడు.ఆయన చూపే మార్గం ఒక్క విద్యార్థి భవిష్యత్తును మాత్రమే కాదు,మొత్తం సమాజం భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది.గురువు త్యాగం వల్లనే రేపటి వైద్యులు,శాస్త్రవేత్తలు, కవులు,నాయకులు, సత్యనిష్ఠులు పుడతారు.ఒక కొవ్వొత్తి తనను తాను కరిగించుకుంటూ ఇతరులకు వెలుగునిచ్చినట్లే,గురువు తన కష్టాన్ని మరచి,శిష్యుల కోసం వెలుగునిచ్చే మహోన్నతమైన అస్తిత్వం.

"గురువు ఒక వ్యక్తి కాదు – ఆయన సమాజానికి నడిచే విశ్వవిద్యాలయం.
ఆయన కృషి ఒక తరాన్ని మాత్రమే కాదు,రతరాలను నిర్మిస్తుంది."

**ముల్కల కుమార్**
(ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సూర్య ప్రత్యేక కథనం)



## యూరియా కోసం రోడ్డుపై మరిమడ్ల రైతుల ధర్నా

**సూర్య కోనరావుపేట**



రైతాంగం అత్యవసరంగా అవసరమైన యూరియా కోసం రోడ్డుపైకి దిగే పరిస్థితి ఏర్పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో రైతులు గురువారం యూరియా కోసం రోడ్ పై ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి వేసిన వరి పంటకు యూరియా అందక నెలల తరబడి ఎదురుచూ స్తున్నామని, ఫలితంగా పంట వాడిపోవడం ప్రారంభమైందని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా వేసినప్పుడే పంట పుష్టిగా పెరుగుతుందని, కానీ అందుబాటులో లేకపోవడం వల్ల పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు. రైతులు రోడ్డుపైకి వచ్చి యూరియా కోసం ధర్నా చేయాల్సి రావడం బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం గురించి మాటల్లోనే చెబుతోందని ఆరోపించారు.ఈ సమాచారం అందుకున్న మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ అక్కడికి చేరుకొని రైతులను నచ్చజెప్పారు. అవసరమైన యూరియా త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ ధర్నాలో మాజీ సర్పంచ్ మట్ల అశోక్, లక్కం భాస్కర్, నారాయణ రమేష్, రాజు, శ్రీనివాస్, వేణు రైతులు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ తండాలో కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తాండ రూపవత్ నాయక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని గురువారం కుంకుమ పూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై వేముల లక్ష్మణ్ బానోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బానోత్ రాజు, బానోత్ బంతిలాల్ ,మాలోత్ గంగారం, వర్గి శీను, బానోత్ మోహన్, బానోత్ రమేష్, సుధాకర్, మహిపాల్, తిరుపతి ,దేవిదాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు.. ఉపాధ్యాయులైన వేళ.

**- క్రిసెంట్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం సంబరాలు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇప్పలపల్లి లోని క్రీసెంట్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలను జరుపు కున్నారు.ఈ ప్రత్యేక సందర్భంలో విద్యార్థులు తమ ప్రతిభను, నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తూ ఉపాధ్యా యుల స్థానంలో పాఠాలు బోధించారు. 90 మంది విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారి వివిధ తరగతులను నిర్వహించగా,ఉపాధ్యాయులు విద్యా ర్థుల ఆత్మవిశ్వాసాన్ని అభినందిం చారు.కొంతమంది విద్యార్థులు హెడ్ మాస్టర్, టీచర్స్, ఫ్లోర్ ఇన్‌చార్జ్ లుగా వ్యవహరించి తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిం చారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల సిబ్బందినీ సన్మానించారు.విద్యార్థుల్లో స్వీయనమ్మకం,నాయకత్వం, క్రమశిక్షణ వంటి లక్షణాలను పెంపొందించ డమే ప్రధాన లక్ష్యమని పాఠ శాల చైర్మన్ అయాజ్ అన్నారు.విద్యార్థులు ఈ విధంగా బాధ్యతలు స్వీక రించడం ద్వారా భవిష్యత్ లో ఒక మంచి నాయకత్వాన్ని అందుకుం టారన్నారు.సి. ఇ. ఒ సయ్యద్ తాహ బిలాల్, ఎం. డి జమీరొద్దీన్ లు మాట్లాడుతూస్వీయ పరిపాలన విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు చూపిన నైపుణ్యం భవిష్యత్తులో ఒక గొప్ప ఆస్తి అవుతుందన్నారు.ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభి నందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ విద్యా విలువలు సామాజిక బాధ్యతా భావం పెంపొందిస్తాయని తెలిపారు. సెల్ఫ్ గవర్నింగ్ డే విద్యార్థులకు మరపురాని అనుభవంగా నిలుస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలి

**- జిఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కోల్ ఇండియా స్థాయి లో రాణించి సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవే యాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వం రావు అన్నారు. వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామ గుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా 2025-26 వార్షిక క్రీడా పోటీలు గురువారం సెంటినరీకాలనీ రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు చెస్, క్యారమ్స్ పోటీలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి, వార్షిక క్రీడల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా క్రీడా నిర్వహణకు పెద్దపీట వేస్తూ ఎన్నో వసతులు కల్పిస్తుందని, క్రీడాకారులు ఉత్తమ నైపుణ్యంతో క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని కోల్ ఇండియా పోటీల్లో సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. అనంతరం అన్ని క్రీడల కెప్టెన్ లను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, క్రీడల సమన్వయకర్త జవ్వాజి అంజయ్య, మహిళ రిప్రజెంటివ్ మమత తో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### జమ్మికుంటలో

# దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్ల హాల్టింగ్

## - ప్రధాని బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంటలో దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్ల నిలుపుదలపై బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గురువారం రోజున సంబరాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, బండి సంజయ్‌ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ (దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ నెంబర్ 12721), హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ (ట్రైన్ నెంబర్ 12722), సికింద్రాబాద్ నుండి రాయపూర్ వరకు (రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, ట్రైన్ నెంబర్ 12771) రైళ్లు ఇకపై జమ్మికుంటలో ఆగనున్నాయని తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ బయలుదేరే రైలు అర్ధరాత్రి 1.34 నిమిషాలకు జమ్మికుంటకు చేరుకుంటుందని, తిరిగి హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు రాత్రి 11.19 గంటలకు జమ్మికుంటలో ఆగుతుందని తెలిపారు. అలాగే సికింద్రాబాద్ నుండి రాయపూర్ వెళ్లే రైలు రాత్రి 1.04 నిమిషాలకు జమ్మికుంటలో ఆగి రాయపూర్ బయలుదేరుతుందన్నారు. ఈ మూడు రైళ్లు ఏ రోజు నుండి జమ్మికుంటలో ఆగుతాయనే విషయాన్ని ఒకటి, రెండ్రోజుల్లో దక్షిణ మధ్య రైల్వే శాఖ నోటిఫికేషన్ జారీ చేయనుందన్నారు రైళ్ల నిలుపుదల కోసం కృషిచేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు, సమస్యను పరిష్కరించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రధాని మోదీకి బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, బిజెపి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లంతకుంట/హుజురాబాద్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి, రావుల కుమార్, రామిడి ఆదిరెడ్డి, గొట్టిముక్కల సంపత్ రావు, జమ్మికుంట పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ఆవిష్కరణలతో అబ్బురపరుస్తున్న నేత కార్మికుడు

**సూర్య సిరిసిల్ల టౌన్**



నవరాత్రులు నిత్య పూజలు అందుకునే ఆ గణనాథున్ని ఓ నేత కార్మికుడు తన అద్భుతమైన ఆలోచనతో మండపాన్ని ప్రతిష్టించాడు. తన ఇంట్లోనే ప్రతి ఏటా ఏదో ఒక అద్భుతాన్ని తయారుచేసి అందరి మన్నలను అందుకుంటున్నాడు..నేత కార్మికుడు. అగ్గిపెట్టెలు పట్టే చీరలు వేసి ప్రపంచ దేశాలను అబ్రాపర్చిన ఘన చరిత్ర సిరిసిల్ల నేతన్నకు దక్కింది. అలాంటి ఓ నేత కుటుంబానికి చెందిన వ్యక్తి తను చేసే వట్టల వ్యాపారం నుండి కొత్త ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాడు. సిరిసిల్ల పట్టణం వెంకంపేటకు చెందిన సాప మధు అట్ట డబ్బాలను సేకరించి ఇతర ప్రాంతాలకు అమ్మే వ్యాపారం చేస్తుంటాడు. మధు తనకున్న చిన్నపాటి ఇంటిలోనే వినాయకుని ప్రతిష్టించి ప్రతిఏటా ఏదో కొత్త ఆవిష్కరణ చేసి అందర్నీ అబ్బుర పరుస్తాడు. ఈ ఏడాది తను చేస్తున్న వృత్తిలోంచి వట్టలను ఎంపిక చేసుకొని అయ్యప్ప దేవాలయ నమూనా ను తయారుచేసి అందులో వినాయకుని ప్రతిష్టించాడు. ఇటీవలే సాప మధు కుటుంబం కేదారినాథ్ దేవాలయానికి వెళ్లగా అక్కడ కనిపించిన దృశ్యాలను సిరిసిల్లలో ఆవిష్కరించాడు. కేదారినాథ్ దేవాలయ నమూనాను వట్టలతో తయారు చేశాడు. బొమ్మలను వట్టలపై ప్రతిష్టించి గుండ్రగా తిరిగే విధంగా అమర్చాడు. తన ఇంటిలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం ముందు కేదారినాథ్ దేవాలయం వద్ద కల్పించే దృశ్యాలే సాక్షాత్కరిస్తాయని ఇంటి యజమాని సాప మధు తెలిపారు.

## జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల ప్రభుత్వం జూనియర్ కో ఎడ్యుకేషన్ కళాశాలను ఆకస్మికంగా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడుతూ చదువును ఇష్టపడి కష్టపడితేనే విజయాన్ని సాధిస్తారని విద్యార్థులకు తెలియ జేశారు. అనంతరం కళాశాల రికార్డులను, విద్యార్థుల హాజరు శాతాన్ని, ల్యాబ్‌లను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం అడ్మిషన్లు పూర్తి అయ్యాయని, అకాడమిక్ విషయాలను చర్చించి తరగతులను నిర్వహించాలని సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధ్యాపకులు విద్యార్థులకు విద్యాబోధన చేయాలని కోరారు. ఎంసెట్, జేఈఈ ఎంట్రన్స్ లకు సంబంధించిన తరగతులను ఫిజిక్స్ వాలా నిర్వహిస్తున్నారని అందులోని పాఠాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం కళాశాలలో ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ రఘునందన్, అధ్యాపకులు పాల్గొన్నారు.




## రైతన్నలకు సరిపడా యూరియాను అందించాలి

**- బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో రైతులకు సరిపడా యూరియాను అందించాలని బీఎస్పీ వీర్నపల్లి మండలం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించే విషయంలో పూర్తిగా విఫలమైంది. మండలంలోని అన్ని గ్రామాలకు సరిపడా యూరియాను రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒక రైతుకు ఓకే యూరియా బస్తా ఇవ్వడం మూలంగా పంటకు సరిపోవడంలేదని అన్నారు. పొట్టకు వచ్చిన పంట నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం యూరియా విషయంలో కాలయపన చేస్తున్నారని అన్నారు. యూరియా సరఫరా చేయకపోతే బీఎస్పీ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి సిరిసిల్ల నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, జుట్టు నరేష్, గుడిసె భూమరాజు, ఆరేళ్ల నరసయ్య, లంక నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

**- ఎస్ఐ శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**



మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని రుద్రంగి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని గణేష్ మండలి నిర్వాహకులు, యువకులతో ఎస్ఐ శ్రీనివాస్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు, మతపరమైన ఘర్షణలకు పాల్పడవద్దని అన్నారు. మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు, నాయకులు, ఏఎస్ఐ గంగరాజ్, పోలీసు సిబ్బంది, యువకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంకు బదిలీపై ఇద్దరు ఐకెపి క్లస్టర్లు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల ఐకెపి క్లస్టర్‌కు సీసీ గా శ్రీధర్, లద్నాపూర్ ఐకెపి క్లస్టర్‌కు సీసీగా రాంబాయి బదిలీపై వచ్చారు. వీరిద్దరు పాలకుర్తి మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రమేష్ పెద్దపల్లికి, శోభ పాలకుర్తి మండలాలకు బదిలీ అయ్యారు.

## బొజ్జ గణపయ్యకు 108 రకాల నైవేద్యాలు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొలువు దీరిన బొజ్జ గణపయ్యకు 108 రకాల పిండి వంటలతో ఆర్యవైశ్య మహిళలు గురువారం మహా నైవేద్యాన్ని సమర్పించారు. మంగళహారతులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య చందుర్తి**




చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేయడం జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రాధమైన వృత్తి అని విద్యతో అజ్ఞాన అంధకారాలను పారద్రోలి జ్ఞానం అనే వెలుతురుని పిల్లల్లో నింపేదే అని అన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే చదువుతో పాటు క్రమశిక్షణ అవసరం అని అట్టి విద్యను ఉపాధ్యాయులు పిల్లలకు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, నాతరి నాగమణి, చింతల హరిష్మా,వంగ మాధవి, మ్యాదరి నవ్యలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ మోడల్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల సేవలు గొప్పవని కీర్తించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడి నుండి అంచెలంచెలుగా రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని దేశానికి మార్గదర్శనం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం విద్యార్థులకు ఉత్తమ విద్యా సేవలు, వినూత్న పద్దతులలో "బోధనలను చేసి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న గూట్ల మధుసూదన్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ జి.లక్ష్మి,విద్యార్థులు పాల్గున్నారు.

## స్కావెంజర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**సూర్య చందుర్తి**

ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలంలోని అన్ని పాఠశాలలో సభ్యత్వం స్వీకరించి అనంతరం సాయంత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూడపల్లి పాఠశాలలో ఎస్టియు చందుర్తి మండల శాఖ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం ఉన్నారు. ఎన్నికలలో ఎస్ టీ యు చందుర్తి మండల అధ్యక్షులుగా జావీద్, మండల ప్రధాన కార్యదర్శిగా ప్రేమ్ సాగర్ రెడ్డి, కోశాధికారిగా సాగర్, ఆర్థిక శాఖ సభ్యులుగా రమేష్, మండల ఉపాధ్యక్షులుగా ఈగ శ్రీనివాస్, మండల మహిళ ఉపాధ్యక్షులుగా స్వరాజ్య లక్ష్మి, జిల్లా కార్యదర్శులుగా రమణ, నరెందర్, శ్రీనివాస్, మండల కార్యదర్శులుగా కార్తీక్, రాజ్ కుమార్, సంజీవ్, శ్రీలత లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ టీ యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం నూతన మండల శాఖను అభినందించారు. ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గత సంవత్సర స్కావెంజర్ల వేతనాలు విడుదల చేయాలని, ఈ సంవత్సరం స్కావెంజర్ల నియామకానికి ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు.



### జాన్సన్, కోర , ఏఎన్‌సి

# విద్యార్థులకు ఎల్ఐసి మెరిటోరియట్ అవార్డులు

**సూర్య కరీంనగర్**



నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులుగా ఎదుగుతారని ఎల్ఐసి కరీంనగర్ ఒకటవ బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి అన్నారు. ఎల్ఐసి 69వ ఇన్సూరెన్ వీక్ సెలబ్రేషన్ వేడుకలను గురువారం రోజున కరీంనగర్లోని జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో జరుపుకున్నారు.ఎల్ఐసి అంటే కేవలం బీమా సంస్థ కాదని.. వివిధ రకాల సేవలను ప్రజలకు అందిస్తోందని..అందులో ముఖ్యంగా ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ పథకాన్ని అమలు చేస్తూ..ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చేయుతనిదిస్తుందన్నారు. అందులో భాగంగా వేడుకల ముగింపు సందర్భంగా..జాన్సన్ గ్లోబల్ పాఠశాల, కోర, ఏ. ఎన్. సి విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులను పలు అంశాలను ఎన్నుకొని అందులో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన సుమారు 15 మంది విద్యార్థులకు మెరిటోరియస్ అవార్డులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీజేసీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులనుదేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి అవార్డుల ద్వారా విద్యార్థుల్లో నూతనోత్సాహం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మెమంటోలు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీజేసీ విద్యా సంస్థల చైర్మన్ ఊట్కూరు మహి పాల్ రెడ్డి, డైరెక్టర్లు, వంగల సంతోష్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, రామ్ రెడ్డి, వర ప్రసాద్, ఉపాధ్యాలు సరిత , స్నితిక, రాజ్ కుమార్, ఎల్ఐసి కరీంనగర్ ఒకటవ బ్రాంచ్ మేనేజర్ ప్రేమ్ సాగర్ రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, బి సుదర్శన్ రెడ్డి, జాన్సన్ గ్లోబల్ , కోర, ఏఎన్‌సి, ఎస్వీజేసీ విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు సురవరం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు సిపిఐ పార్టీకి తీరని నష్టం అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం అధ్యక్షతన జరిగిన మొదటి కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ ముందుగా సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలోని ఆర్ ఎఫ్ సి ఎల్ ను బిజెపి పట్టించుకోకపోవడం వలనే రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సైతం బిజెపి అడ్డుకుంటుందని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి 18 నెలలైన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రైతాగ సాయుధ పోరాటంలో అమరులైన వారికోసం సెప్టెంబర్ 11 నుండి 17 వరకు అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో పార్టీ సత్తా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మడ్డి ఎల్లా గౌడ్, వై వి రావు, కోడెమ్ స్వామి, ఎంఏ గౌస్, రామ్ చందర్, రాజారత్నం, కడారి సునీల్, మార్కాపురి సూర్య, బాలసాని లెనిన్, చంద్రశేఖర్, ఎం శంకర్, రమేష్, శ్రీనివాస్, తాళ్లపల్లి లక్ష్మణ్, కల్లేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



వినాయకుని ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులకు గ్రామ పురోహితులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. హిందువులంతా ఏకతాటి పైకి వచ్చి సమిష్టిగా జరుపుకునే వేడుకల్లో అత్యంత గొప్ప పండుగ వినాయక చవితి నవరాత్రుల వేడుకలని ఎమ్మెల్యే అన్నారు. వినాయక కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్యలతో పాటు పలువురు నాయకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి సజ్జు, పనాస మల్లయ్య, వెల్తురు రమేష్, మాదాసి సతీష్, బంగారు రమేష్, కల్వల రమేష్, ఉప్పుల శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పల్లకి సేవ

**సూర్య కరీంనగర్**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శివ సాయి గణేష్ యూత్ (రాంనగర్) ఆధ్వర్యంలో గణపతి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. కార్య క్రమంలో 37 డివిజన్ లో పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జే రాజగోపాల్ రావు మురళీధర్ రావు ఆవుల సత్యం పటేల్ జై వెంకట్ రాజేశ్వరరావు కిషన్ రెడ్డి ఆవుల శ్రీనివాస్ పటేల్ పత్తి శ్రీకాంత్ పటేల్ పాల్గొన్నారు.

## ఆధారాలు లేకుండా విమర్శిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఇనుగాల రాములును బైండోవర్ చేసిన ఎస్ఐ వెంకటేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఆధారాలు లేకుండా ఇతర వ్యక్తుల పరువు నష్టం పరిచే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ అన్నారు.సెప్టెంబర్ 30న కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగొని సారయ్య గౌడ్, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ లు తన భూమిని ఇతర వ్యక్తిపై దౌర్జన్యంగా మార్పిడి చేశారని, ప్ల కార్డ్ పట్టుకుని నిరసన వ్యక్తం చేసిన కాల్వ శ్రీరాంపూర్ గ్రామస్తుడు ఇనుగాల రాములుపై మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టామని ఎస్సై తెలిపారు.విచారణలో రాములు వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, కావున ఆధారాలు లేకుండా ఇతర వ్యక్తుల పరువు కి నష్టం కలిగించే విధంగా చేసినందుకు రాములును శ్రీరాంపూర్ తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు ముందు గురువారం బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా ఇష్టం వచ్చినట్టు ఆధారాలు లేకుండా వేరే వ్యక్తుల పరువు నష్ట పరిచే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని, అదేవిధంగా సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## తాగునీటి పైప్ లైన్ పనులు ప్రారంభించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో తాగునీటి పైప్ లైన్ పనులను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణరెడ్డిలు గురువారము స్థానిక నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, స్థానిక నాయకులు పెద్ధపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన కలెక్టర్ నిధుల నుంచి రూ 4 లక్షల నిధులు మంజూరు చేయించారు. ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించేందుకు పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నేదురు రమేష్, ముస్కు మధు, మాజీ ఉపసర్పంచ్ గుడ్ల సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడి అశోక్ గౌడ్,పాలకుర్తి పరశురాములు గౌడ్, బాలే శివప్రసాద్, వీరగోని రమేష్ గౌడ్, చీర ఓదెలు, ఆవుల రామన్న, పైడిపల్లి రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ ,ఆరెల్లి లక్ష్మణ్, బోయిని రాజకుమార్, కొంకటి శ్రీకాంత్, ముష్కే రాజ్ కుమార్, ఈర్ల ప్రశాంత్, మిర్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో అన్నదాన కార్యక్రమం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



18వ డివిజన్ హనుమాన్ నగర్ బాల వినాయకుడి వద్ద గురువారం రోజు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో 8వ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాద్రెలి రాజిరెడ్డి, 18వ డివిజన్ అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, మోత్కు అవినాష్,కుమార్ సంపత్, శ్రవణ్, సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మాదక ద్రవ్యాల వినియోగం కలిగే అనర్థాలు, వాటి నివారణ గురించి పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు మిషన్ పరివర్తన, మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో అవగాహన కల్పించారు.డ్రగ్స్ మహమ్మారి పట్టణాలు దాటి పల్లెలకు విస్తరించిందని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పట్ల ఎప్పటికపుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నశాముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, హబ్ కోఆర్డినేటర్ అరుణ, జెండర్ స్పెషలిస్ట్ సుచరితలతో పాటు ప్రిన్సిపల్ రవీందర్, ఉపద్యాయినిలు కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గుడ్లపల్లె గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పరిధిలోని గుడ్లపల్లె గణేష్ మండపం వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. గురువారం గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్య పాల్గొని 21 పత్రులతో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. పురోహితులు అంబరీష్ శర్మ తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గణేష్ భక్త మండలి కమిటీ, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని అప్పన్నపేట గ్రామంలోని గణేష్ నిమజ్జనోత్సవానికి చెరువు వద్ద ఏర్పాట్లను తాహ శీల్దార్ రాజయ్య, ఎంపీడీవో శ్రీని వాస్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనం కోసం వచ్చే వారికి ఎలాంటి అసౌ కర్యాలు కలగకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాక్టర్లు ఇతర వాహనాలు పై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించేలా చూడాలన్నారు. నిమజ్జనం చేసే స్థలంలో లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఫయాజ్ అలీ, ఇరిగేషన్ ఏఈ, ఆర్ఐ శ్రీనివాస్,విద్యుత్ ఏఈ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరే సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

# ఏఐటియుసిలో చేరిన జిడికె ఓసిపి-5 కార్మికులు

## - కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించిన మడ్డి ఎల్లా గౌడ్

సూర్య-గోదావరిఖని

సింగరేణి కాలరీస్‌లో కార్మికుల హక్కుల సాధన, ప్రయోజనాలు, సంక్షేమం కోసం నిరంతరం పరితపించే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సేవలను గుర్తించి జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ కు చెందిన పలువురు కార్మికులు ఏఐటియుసి లో చేరారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఇక్కడి భాస్కర్ రావు భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యూనియన్ లో కొత్తగా చేరిన కార్మికులకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. యూనియన్‌లో చేరిన వారిలో సామెల సుధాకర్ (ఫిట్టర్), తోట లక్ష్మయ్య (జనరల్ అసిస్టెంట్), మంథని మల్లేష్ (జనరల్ అసిస్టెంట్) ఉన్నారు. ఈ సందర్భంగా ఎల్లాగౌడ్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణిలో 1942 లో ఆవిర్భవించిందని,




కార్మికుల హక్కులు, సదుపాయాల కల్పన కోసం ఇప్పటికి కొట్లాడడం జరుగుతుందని వివరించారు. సింగరేణిలో ఏఐటియుసి నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం అనేక పోరాటాలు, సమ్మెలు చేసి హక్కులు, సదుపాయాలు సాధించిన చరిత్ర ఏఐటియుసికి ఉందని అన్నారు. సింగరేణి యాజమాన్యం 2024 నవంబర్ లో, మార్చి 2025, జూన్ 2025 లో నిర్వహించిన సమావేశాల్లో కార్మికుల కు చెందిన అనేక సమస్యల్ని పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. కొన్ని సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం ఒప్పుకుందని, మరికొన్ని సమస్యలు ప్రభుత్వ పరిధిలో ఉన్నందున వాటిని కూడా త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి చేస్తున్న పనులను చూసి ఓర్వలేక పస లేని ఆరోపణలు, విమర్శలు చేయడం సరైంది కాదని అన్నారు. గుర్రం ప్రభుదాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, ఎం.చక్రపాణి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, భక్తి శ్రీనివాస్, బ్రహ్మచారి, గొడిశెల నరేశ్, అజీం పాషా, ఎరవెల్లి రాజయ్య, కలవేణ రాజేష్, విజయ్, దేవేందర్ రెడ్డి, రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్ హనుమాన్ యూత్ వినాయకుని వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

సూర్య, మెట్‌పల్లి



పట్టణంలోని గోల్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాల రామ వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు .అనంతరం గోల్ హనుమాన్ యూత్ అన్న ప్రసాద వితరణ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు ఎశమేని గణేష్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పూదరి సుధాకర్ గౌడ్, 19వ వార్డు ఇంచార్జ్ న్యాయవాది ఆకుల ప్రవీణ్, యూత్ సభ్యులు బిజినపల్లి మనోహర్, కనిగరపు ప్రవీణ్, మారంపల్లి రాజశేఖర్, బజరంగ్ తడస్, రామగిరి కార్తీక్, శంకర్, నాగూరి భూమయ్య, నరసయ్య, గుజ్జేటి నరసయ్య, భోజ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ దేవేందర్‌కు పదోన్నతి

- పదవీ విరమణ సన్మానం

సూర్య, కరీంనగర్



అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ దేవేందర్ పదోన్నతితో పదవీ విరమణ పొందిన సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...39 సంవత్సరాల సేవా ప్రయాణంలో దేవేందర్ నిజాయితీ, అంకితభావంతో అందరి మనసులు గెలుచుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, ట్రెజరీ సంఘం నేతలు కొండయ్య, సందీప్ రెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య తదితరులు పాల్గొని దేవేందర్ సేవలను కొనియాడారు.

## ఈనెల 9న మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు

సూర్య, మల్యాల

మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలను మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలలో ఈ నెల 9 న అండర్14, అండర్ 17 బాలికలకు 10 న అండర్ 14 అండర్ 17 బాలురకు కబడ్డీ, ఖో- ఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ పోటీలలో క్రీడాకారులను ఎంపిక చేసిఈనెల 16న జగిత్యాల జిల్లాలో జరుగనున్న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనూ మల్యాల మండల జట్లను ఎంపిక చేయనున్నామని ఇందులో మండలములోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనవచ్చని మండల విద్యాధికారి నీలగిరి జయసింహ రావు తెలిపారు. పాల్గొను విద్యార్థుల జన్మ దిన,తరగతి సర్టిఫికెట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల చే ధృవీకరణ చేయించి తీసుక రావాల్సిందిగా కోరారు. అండర్ 14 విభాగం1- 1- 12, అండర్ 17 విభాగం1-1-09 తేదీల వారు అర్హులనీ తెలిపారు.

## భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి

సూర్య, సెంటినరీ కాలనీ



భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మందమర్రి జీఎం నలజాల రాధాకృష్ణ కోరారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కె. కె ఓ.సి ఆర్అండ్ఆర్, భూసేకరణ సమస్యలపై  కలెక్టర్ తో చర్చించారు. అదే విధంగా మంచిర్యాల జిల్లా డిఎఫ్ఓ శివ ఆశిష్ సింగ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ లోని ఆర్కే.ఓ.సి ఫారెస్ట్ ల్యాండ్ డైవర్షన్ గురించి చర్చించారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

సూర్య,రాయికల్



రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు గా సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జే తిరుపతి రావు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల సమర్పించి, నివాళులు అర్పించారు.అనంతరం ప్రిన్సిపాల్ జె వేణుగోపాలరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎల్లప్పుడు ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వినాలనీ,ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు.సమాజంలో ఉన్న అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయుడేనని గుర్తు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ గొప్పతనం వివరించే పాటల మీద నృత్యాలు,గేయం పాడుతూ అందరిని అలరించారు.అనంతరం విద్యార్థులు వివిధ భాషలలో ఉపాధ్యాయ దినోత్సవం గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ నీ ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులు వారి వారి తరగతి ఆచార్యులకు పుష్పగుచ్ఛం,శాలువా స్వీటు,బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణపయ్య

సూర్య, కోనరావుపేట



కోనరావుపేట,బీ నవరాత్రులు పూజలందుకున్న బొజ్జ గణపయ్య గురువారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. కోనరావుపేట మండలం కోలనూరులోని మార్గదర్శి విద్యానికేతన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు తొమ్మిది రోజులు పూజలు అందుకొని గురువారం నిమజ్జనానికి తరలి వెళ్లాడు. విద్యార్థులు మేల తాళాలతో, నృత్యాలతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉమ్మారెడ్డి, సునీత

సూర్య, వీణవంక



వీణవంక మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉమ్మారెడ్డి, సునీతలు ఎంపికయ్యారు. చల్లూరు ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉమ్మారెడ్డి, సునీతలు అదే పాఠశాలలో విజయవంతంగా అమలు పరుస్తున్న లిటరరీ లాంతరు ప్రోగ్రామ్ యొక్క లోగోను ఉమ్మారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఒకే పాఠశాల నుండి ఇద్దరు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమారాచార్య, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.



## అంత్యక్రియలకు వెళ్లి... అనంత లోకాలకు...

- చెరువులో స్నానానికి వెళ్లి గల్లంతైన వ్యక్తి

సూర్య, కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో బంధువుల అంత్యక్రియలకు వెళ్లి స్థానిక గిద్ద చెరువులో స్నానం చేస్తూ వ్యక్తి గల్లంతైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దబ్బేట అనిల్ (31) అదే గ్రామానికి చెందిన ఓ మహిళ ఇటీవల కరీంనగర్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. కుటుంబ సభ్యులు స్వగ్రామం పందిళ్ళలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల అనంతరం స్నానానికి వెళ్లిన అనిల్ స్థానిక గిద్ద చెరువులో గల్లంతయ్యాడు.పెద్దపల్లి నుండి వచ్చి జాలర్లు ఎంత గాలించిన రాత్రి వరకు అచూకీ లభించలేదు. కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య,మాజీ సర్పంచులు లావణ్య రమేష్, మాదాసు సతీష్, మాజీ ఎంపీటీసీ రావి సదానందం, ఎస్సై వెంకటేష్ పర్యవేక్షించారు. చెరువులో గల్లంతైన దబ్బేట అనిల్‌కు భార్య ఉమా, కూతుర్లు అన్విత, వినూత్న, తండ్రి రాజయ్య ఉన్నారు. 24 గంటల వ్యవధిలో గ్రామంలో ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విచాద ఛాయలు నెలకొన్నాయి.

## గణపయ్యకు దీపాలంకరణ

సూర్య కోనరావుపేట



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యకు మహిళలు దీపాలంకరణ చేశారు. సందర్భంగా గణనాథునికి కుంకుమ పూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలంకరణ చేశారు.

## బస్సు కోసం విద్యార్థుల ఆందోళన

సూర్యకోనరావుపేట




కోనరావుపేట మండలం కనగర్తిలో బస్సు కోసం విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. వేములవాడ-కోనరావుపేట రూటుకు వెళ్లే వేములవాడ డిపో బస్సు కనగర్తి గ్రామంలోని అంబేద్కర్ వద్దకు రావా లని డిమాండ్ చేశారు. కనగర్తి గ్రామం లో వెళ్తున్న బస్సు అంబేద్కర్ వద్దకు రాకపోవడంతో కోనరావుపేట మోడల్ స్కూల్, కళాశాలలో చదువుకునే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోయారు. బస్సును అంబేద్కర్ చౌక్ వరకు వచ్చి విద్యార్థులను తీసుకెళ్లేలా డిపో మేనేజర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దళితుల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తున్న వెలిచాల రాజేందర్ రావు

**- వెలిచాల రాజేందర్ రావు తీరుపై కరీంనగర్లో దళితుల భారీ నిరసన -రాజేందర్ రావును వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలి**

**సూర్య కరీంనగర్**

దళితుల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తూ కనీస ప్రోటోకాల్ పాటించకుండా పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణల ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి కరీంనగర్ జిల్లా దళిత బిసి నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాదాసి ప్రభాకర్, మాదిగ విద్యార్థి నాయకుడు మాతంగి రమేష్ లు మాట్లాడుతూ దళిత బిడ్డగా ఉన్నత విద్యావంతునిగా, పార్టీ అధికారంలో లేని సమయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి పార్టీని జిల్లాలో ముందుండి నడిపించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటో లేకుండా అదేవిధంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్





ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గందరగోళానికి గురి చేస్తున్నారని, దళిత బీసీలను అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం దళితుడైనందుకు మాత్రమే డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడని ఇది ముమ్మాటికి దళితులను అవమానపరచడమే అని వారు అన్నారు. ఇదే విషయమై రాజేంద్రరావును కొంతమంది నాయకులు ప్రశ్నించగా అది నాకు సంబంధం లేదని దాటవేసే ప్రయత్నం చేశారని, కానీ రాజేందర్ రావు కార్యాలయం నుండే ఫ్లెక్సీలు గాని పోస్టర్లు గాని బయటకు వచ్చినట్లు మా దగ్గర పూర్తి సమాచారం ఉన్నట్టుగా వారు తెలిపారు. దీనికి రాజేందర్ రావు సమాధానం చెప్పాలని లేకపోతే రాబోయే రోజులలో జరగబోయే జరగబోయే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి, 30 సంవత్సరాలుగా పరిష్కారం కాని దళిత వర్గీకరణ అంశాన్ని పరిష్కరించి దళితులకు సమన్యాయం చేసే దిశగా పనిచేస్తూ, మరొకవైపు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి బీసీల అభ్యుదయానికి కృషి చేస్తుంటే, కరీంనగర్ లో మాత్రం ఫ్యూడల్ రాజకీయాలతో, వెలమ దొరల రాజ్యాన్ని తీసుకురావడానికి రాజేందర్ రావు ప్రయత్నిస్తున్నారని, దీన్ని దళితులందరూ ఏకమై కచ్చితంగా ఎదుర్కొంటామన్నారు. రాజేందర్ రావు వ్యవహరిస్తున్న తీరు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉందని ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారికి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి గారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రాజేందర్ రావు తన వైఖరి మార్చుకోకపోతే ఏ కార్యాలయం నుంచి అయితే దళిత వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారో ఆ కార్యాలయాన్ని , ఆయన ఇంటిని వేల మంది దళితులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న కుట్రపై చర్యలు తీసుకోవాలి

**- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం సమర్పించిన గిరిజన సంఘాల నాయకులు**

**సూర్య కరీంనగర్**

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావులు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చేసిన ప్రకటనలపై రాజ్యద్రోహం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు నేడు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లంబాడీ జాతిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలన్న కుట్రకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహకుడిగా ఉన్నారని ఆరోపించారు. లంబాడీలు, కోయలు అన్నదమ్ముల్లా కలిసి జీవిస్తున్న తరుణంలో కాంగ్రెస్



పార్టీ చిచ్చు పెడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో భూక్య తిరుపతి నాయక్ (లంబాడ జేఏసీ కన్వీనర్),గుగులోతు తిరుపతి నాయక్ (గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు),గుగులోత్ రాజు నాయక్ (LHPS రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు), గుగులోతు రవి నాయక్ (TGVYS అధ్యక్షులు), గుగులోతు సదానందం నాయక్ (గిరిజన మోర్చా అధ్యక్షులు),గుగులోతు లక్పతి నాయక్ (లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు),మూరావత్ సంతోష్ నాయక్ (గిరిజన సంఘం అధ్యక్షులు), లావుడియా రాజన్ నాయక్ (గిరిజన మోర్చా కార్యదర్శి),లాకావత్ రవి నాయక్ (ఉద్యోగుల సంఘం నాయకులు),గుగులోతు రాజ్ కుమార్ (గిరిజన సంఘాల కోఆర్డినేటర్) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ "లంబాడీ జాతి పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ నిలుస్తుంది. కాంగ్రెస్ కుట్రకు వ్యతిరేకంగా మీ పోరాటానికి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది" అని హామీ ఇచ్చారు.

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**




నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి ఇట్టి వేడుకలను పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రారంభిచారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది దేశ భవిష్యత్తును మార్చే ఒకే ఒక్క శక్తి ఉపాధ్యాయునిదే. మనం ఈ వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాం. మనం మన కర్తవ్యాన్ని గుర్తుంచుకుని, దానికి అనుగుణంగా అడుగులు వేసుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయుని ఉపాద్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి వారి అనుభవాలు పంచుకుంటూ ఉపాధ్యాయ వృత్తి యొక్కప్రాధాన్యతను, విలువలను వారి వారి మాటల్లో పంచుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనుకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, గోపి క్రిష్ణ, శ్రీకర్, కవితాప్రసాద్, శర్మిష్ఠ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయుని ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన భవన నిర్మాణ కార్మికులు

**సూర్య సిరిసిల్ల టౌన్**




తెలంగాణా ప్రభుత్వం భవన నిర్మాణ రంగంలో పని చేస్తూ ఆక్సిడెంట్ లో చనిపోయిన వారికి 10 లక్షలు,సహజ మరణంకు 2లక్షలుగా నిర్ణయిస్తూ ఇచ్చిన జీవో పై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సంతోషం వ్యక్తపరిచారు. జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసి కార్మిక భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు సిపిఐ కృషి వల్ల తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ రంగంలో పని చేస్తూ ఆక్సిడెంట్ లో చనిపోయిన వారికి 10 లక్షలు,సహజ మరణానికి 2లక్షలుగా నిర్ణయం తీసుకోవడానికి కృషిచేసిన కూనంనేని సాంబశివ రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వివాహం,డెలివరి ఖర్చులను పెంచేలా ప్రభుత్వానికి విజ్ఞాపన చేయడం కోసం కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముందుకు రావాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5వేల పెన్షన్ ఇవ్వాలని, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తూ అర్హులయి న కార్మికులకు లేబర్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి,పండుగ పోచమల్లు,గుమ్మడవెల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# "వినాయక మండపం"లో ఘనంగా పూజలు చేసిన "జాడి బాల్ రెడ్డి"

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెదిర గ్రామంలో 1.2వ వార్డులలో వినాయక నవరాత్రులు పురస్కరించుకుని బిజెపి రామడుగు మండల ప్రబారి జాడి బాల్ రెడ్డి వినాయక మండపాలను సందర్శించి వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాడి బాల రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో అన్ని వర్గాల వారు అష్టైశ్వర్యంతో అభివృద్ధి చెందాలని విఘ్నేశ్వరుని కోరుకున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో 91 బూత్ సోషల్ మీడియా కన్వీనర్ నాగుల వెంకటేష్ గౌడ్ బైరగొని శ్రీనివాస్ గౌడ్ సంతోష్ గౌడ్ మధు ఆంజనేయులుశేఖర్ కార్తీక్ శ్రీకాంత్ వెంకటేష్ రాజేందర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగిన క్రీడా పోటీలు

**సూర్య తిమ్మాపూర్**



ఈరోజు తిమ్మాపూర్ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు గురుకులం పాఠశాలకు చెందిన 14 మరియు 17 సంవత్సరాల లోపు బాలురకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి క్రీడామైదానంలో కోకో కబడ్డీ వాలీబాల్ పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగాయి ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ముంతాజ్ ఫాతిమా మరియు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణు గారు పాఠశాల పీడీ బన్సీలాల్ మరియు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు శోభారాణి శ్రీలక్ష్మి శ్రీనివాసరావు సుజాత దివ్య కుమార్ నాగరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పి శ్రీనివాస్ భాస్కర్ రెడ్డి అశోక్ రవి ముజీబ్ అహమ్మద్ జహీదా బేగం విజయ దేవి సంపత్ సీఆర్పీలు శ్రీనివాస్ నరోత్తం లచ్చమ్మ విద్యార్థిని విద్యార్థులు క్రీడ అభిమానులు పాల్గొనడం జరిగింది

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది


**సూర్య, హుజురాబాద్**




ప్రపంచంలోని అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి గొప్పనైనది, పవిత్రమైనదని, అలాంటి వృత్తిలో పనిచేసేవారు భగ వంతునితో సమా నమని హుజురాబాద్ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయ ఇంచార్జి కల్పన అన్నారు. గురు వారం హుజురాబాద్ పట్టణంలోని తమ విద్యాలయంలో గురుపూజోత్స వాన్ని పురస్కరించుకొని పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువు కే స్థానం ఉందని,గురువు విద్యార్థుల్లో చెడు ఆలోచనలను తొలగించి వారిని సన్మార్గంలో నడిపించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయ ఇంచార్జి శ్రీవాణి, ట్రస్మా అధ్య క్షులు వి.వెంకటేశ్వర్లు, పి.రవీందర్ రెడ్డి, బి.రాజ్ కుమార్, పి.కిరణ్ కుమా ర్, ఈశ్వరయ్య, రాజయ్య, ఏ.మహిపాల్ రెడ్డి, జ్యోతి రాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "బ్రిలియంట్" పాఠశాలలో ఘనంగా "ఉపాధ్యాయ దినోత్సవం"

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో బ్రిలియంట్ మాడల్ పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులందరికీ పాఠశాల కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గురువులకు మార్గదర్శకుడని ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దున మహానుభావుడు అని కొనియాడారు..ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాల్గొన్నారు.

### జమ్మికుంటలో

# దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైళ్ల హాల్టింగ్

## - ప్రధాని బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంటలో దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్ల నిలుపుదలపై బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గురువారం రోజున సంబరాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, బండి సంజయ్‌ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ (దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ నెంబర్ 12721), హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ (ట్రైన్ నెంబర్ 12722), సికింద్రాబాద్ నుండి రాయపూర్ వరకు (రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, ట్రైన్ నెంబర్ 12771) రైళ్లు ఇకపై జమ్మికుంటలో ఆగనున్నాయని తెలిపారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ బయలుదేరే రైలు అర్ధరాత్రి 1.34 నిమిషాలకు జమ్మికుంటకు చేరుకుంటుందని, తిరిగి హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు రాత్రి 11.19 గంటలకు జమ్మికుంటలో ఆగుతుందని తెలిపారు. అలాగే సికింద్రాబాద్ నుండి రాయపూర్ వెళ్లే రైలు రాత్రి 1.04 నిమిషాలకు జమ్మికుంటలో ఆగి రాయపూర్ బయలుదేరుతుందన్నారు. ఈ మూడు రైళ్లు ఏ రోజు నుండి జమ్మికుంటలో ఆగుతాయనే విషయాన్ని ఒకటి, రెండ్రోజుల్లో దక్షిణ మధ్య రైల్వే శాఖ నోటిఫికేషన్ జారీ చేయనుందన్నారు రైళ్ల నిలుపుదల కోసం కృషిచేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు, సమస్యను పరిష్కరించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ప్రధాని మోదీకి బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, బిజెపి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లంతకుంట/హుజురాబాద్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి, రావుల కుమార్, రామిడి ఆదిరెడ్డి, గొట్టిముక్కల సంపత్ రావు, జమ్మికుంట పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ఆవిష్కరణలతో అబ్బురపరుస్తున్న నేత కార్మికుడు

**సూర్య సిరిసిల్ల టౌన్**



నవరాత్రులు నిత్య పూజలు అందుకునే ఆ గణనాథున్ని ఓ నేత కార్మికుడు తన అద్భుతమైన ఆలోచనతో మండపాన్ని ప్రతిష్టించాడు. తన ఇంట్లోనే ప్రతి ఏటా ఏదో ఒక అద్భుతాన్ని తయారుచేసి అందరి మన్నలను అందుకుంటున్నాడు..నేత కార్మికుడు. అగ్గిపెట్టెలు పట్టే చీరలు వేసి ప్రపంచ దేశాలను అబ్రాపర్చిన ఘన చరిత్ర సిరిసిల్ల నేతన్నకు దక్కింది. అలాంటి ఓ నేత కుటుంబానికి చెందిన వ్యక్తి తను చేసే వట్టల వ్యాపారం నుండి కొత్త ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాడు. సిరిసిల్ల పట్టణం వెంకంపేటకు చెందిన సాప మధు ఆట్ట డబ్బాలను సేకరించి ఇతర ప్రాంతాలకు అమ్మే వ్యాపారం చేస్తుంటాడు. మధు తనకున్న చిన్నపాటి ఇంటిలోనే వినాయకుని ప్రతిష్టించి ప్రతిఏటా ఏదో కొత్త ఆవిష్కరణ చేసి అందర్నీ అబ్బుర పరుస్తాడు. ఈ ఏడాది తను చేస్తున్న వృత్తిలోంచి వట్టలను ఎంపిక చేసుకొని అయ్యప్ప దేవాలయ నమూనా ను తయారుచేసి అందులో వినాయకుని ప్రతిష్టించాడు. ఇటీవలే సాప మధు కుటుంబం కేదారినాథ్ దేవాలయానికి వెళ్లగా అక్కడ కనిపించిన దృశ్యాలను సిరిసిల్లలో ఆవిష్కరించాడు. కేదారినాథ్ దేవాలయ నమూనాను వట్టలతో తయారు చేశాడు. బొమ్మలను వట్టలపై ప్రతిష్టించి గుండ్రగా తిరిగే విధంగా అమర్చాడు. తన ఇంటిలో ప్రతిష్టించిన వినాయక విగ్రహం ముందు కేదారినాథ్ దేవాలయం వద్ద కల్పించే దృశ్యాలే సాక్షాత్కరిస్తాయని ఇంటి యజమాని సాప మధు తెలిపారు.

## జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల ప్రభుత్వం జూనియర్ కో ఎడ్యుకేషన్ కళాశాలను ఆకస్మికంగా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడుతూ చదువును ఇష్టపడి కష్టపడితేనే విజయాన్ని సాధిస్తారని విద్యార్థులకు తెలియ జేశారు. అనంతరం కళాశాల రికార్డులను, విద్యార్థుల హాజరు శాతాన్ని, ల్యాబ్‌లను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం అడ్మిషన్లు పూర్తి అయ్యాయని, అకాడమిక్ విషయాలను చర్చించి తరగతులను నిర్వహించాలని సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధ్యాపకులు విద్యార్థులకు విద్యాబోధన చేయాలని కోరారు. ఎంసెట్,జేఈఈ ఎంట్రన్స్ లకు సంబంధించిన తరగతులను ఫిజిక్స్ వాలా నిర్వహిస్తున్నారని అందులోని పాఠాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం కళాశాలలో ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ రఘునందన్, అధ్యాపకులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**సూర్య, హుజురాబాద్**



ప్రపంచంలోని అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి గొప్పనైనది, పవిత్రమైనదని, అలాంటి వృత్తిలో పనిచేసేవారు భగవంతునితో సమానమని హుజురాబాద్ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ ఇంచార్జి కల్పన అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని తమ విద్యాలయంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువుకే స్థానం ఉందని, గురువు విద్యార్థుల్లో చెడు ఆలోచనలను తొలగించి వారిని సన్మార్గంలో నడిపించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవ రెడ్డి, హన్మకొండ బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయ ఇంచార్జి శ్రీవాణి, ట్రస్మా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, పి. రవీందర్ రెడ్డి, బి. రాజ్ కుమార్, పి. కిరణ్ కుమార్, ఈశ్వరయ్య, రాజయ్య, ఏ. మహిపాల్ రెడ్డి, జ్యోతి రాణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కళా ఉత్సవ్

### - పోటీలకు నవోదయ విద్యార్థులు ఎంపిక

**సూర్య, చొప్పదండి**



పీఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి విద్యార్థులు జాతీయ స్థాయి కళా ఉత్సవ్ 2025 పోటీలకు ఎంపికైనట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో రీజనల్ లెవెల్ కళా ఉత్సవ్ 2025 పోటీలలో చొప్పదండి నవోదయ విద్యార్థులు గురునాథం వంశీ (10) తరగతి,ఎం కార్తికేయ (9)తరగతి ఇండిజెనియస్ టాయ్స్ మేకింగ్ పోటీలలో పాల్గొన్నారు. వీరు క్లస్టర్ లెవెల్ కళా ఉత్సవ్ పోటీలలో సెలెక్ట్ అయి జవహర్ నవోదయ విద్యాలయ ఒంగోలు జిల్లాలో జరిగిన రీజినల్ కళా ఉత్సవ్ 2025 పోటీలలో మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో ఢిల్లీలో జరిగే కళా ఉత్సవ్ 2025 పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన గోక నాగేశ్వరరావు ఆర్ట్ టీచర్ ను ఇంచార్జి ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుని ఎన్నిక

### - అధ్యక్షునిగా గీకురు రవీందర్ నియామకం

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ఎంపికయ్యారు. గురువారం రోజున జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘ నాయకులు సమావేశమై శాసన మండలి డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశానుసారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన గీకురు రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో ముదిరాజు మత్స్యకారులను చైతన్య పరుస్తూ, మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ముదిరాజులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ స్థానిక సంస్థలలో ముదిరాజుల ప్రజా ప్రాతినిధ్యాన్ని పెంచుట కొరకు పని చేస్తానన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, సహకరించిన రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు, ఏయంసి చైర్మెన్ తిరుపతి, కొలకాని నర్సయ్యతో పాటు జిల్లా సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## విద్యార్థుల సమగ్రవిద్యా అభివృద్ధే లక్ష్యం

### - నలబై ఏళ్ల నిర్వీరామ సేవలకు గురు బ్రహ్మ అవార్డు
### - అవార్డు గ్రహీత సిహెచ్ వీరేశం

**సూర్య గంగాధర**



విద్యార్థుల సమగ్రా విద్యాభివృద్ధియే లక్ష్యంగా తన జీవిత ధ్యేయంగా ఎంచుకుని, నలభై సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో సేవలందిస్తున్న సురభి కాన్వెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ చిప్ప వీరేశం విశేష కృషి చేసినందులకు, చేసిన సేవలను గుర్తిస్తూ, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో గురుబ్రహ్మ అందించినట్లు తెలిపారు. డా. జయప్రకాశ్ నారాయణ చేతులమీదుగా గురు బ్రహ్మ అవార్డు ప్రధానం జరిగినట్లు తెలిపారు. సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీర నర్సయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలంటే క్రమశిక్షణ తప్పనిసరనీ, చదువే ప్రపంచంలోకెల్లా ఉత్తమమైన సంపద. ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, క్రమశిక్షణతో చదువుకున్న వ్యక్తి ఉన్నత శిఖరాలకు ఎదుగుతాడని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలు, సృజనాత్మకత, క్రీడా, సాంస్కృతిక రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. “తల్లిదండ్రులు విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం చేయూతనిస్తేనే నిజమైన విద్య సార్థకం అవుతుంది” అని అన్నారు. ఆయన కృషి, అంకిత భావం పట్ల తల్లిదండ్రులు, స్థానికులు అభినందనలు తెలియజేస్తూ, మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

### - ఎస్ఐ శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాం తంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని రుద్రంగి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండ ల కేంద్రంలోని గణేష్ మండలి నిర్వాహకులు, యువకులతో ఎస్ఐ శ్రీనివాస్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన సమయంలో అసాంఘిక కార్యక్రమాలకు, మతపరమైన ఘర్షణలకు పాల్పడవద్దని అన్నారు. మండ లంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా వినాయక నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. డీజీలకు అనుమతి లేదని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.